RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 316 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

మంగళవారం
04, ఏప్రిల్ 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## పంజాబ్‌లో రోడ్డెక్కిన రైతులు

- రెండురోజులుగా వరుస ఆందోళనలు
- అకాల వర్షంతో నష్టపోయిన వారిని ఆదుకోవాలని డిమాండ్



ఛండీగఢ్,ఏప్రిల్3(ప్రజామంటలు): అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటకు చెల్లించే నష్టపరిహారాన్ని పెంచాలని, రోడ్డు ప్రాజెక్టులకోసం రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములకు న్యాయమైన పరిహారం ఇవ్వాలనే పలు డిమాండ్లతో

మిగతా... 2లో

## సూరత్ కోర్టులో రాహుల్‌కు
# దక్కని ఊరట

- స్టే ఇచ్చేందుకు సెషన్స్ కోర్టు తిరస్కరణ
- ఈ నెల13 వరకు బెయిల్ పొడిగింపు
- కోర్టుకు హాజరైన రాహుల్, ప్రయాంక తదితరులు



సూరత్,ఏప్రిల్3(ప్రజామంటలు): మోదీ ఇంటిపేరు కలవారందరూ దొంగలే అనే వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో దాఖలైన

మిగతా... 2లో

# సీబీఐతో జాగ్రత్త..!

- సత్యం, న్యాయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా సిబిఐ
- ఎవరికీ తలవంచాల్సిన అవసరం మీకు లేదు
- మీ బాధ్యత నిర్వహణలో వెనకడుగు వేయరాదు
- పెద్ద తలకాలయలు నేటికీ అధికారంలో ఉన్నారు
- సిబిఐ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ,ఏప్రిల్3 (ప్రజామంటలు): కేంద్ర దర్యాప్తు సంస్థ సత్యం, న్యాయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 1963లో ఏర్పాటైన సీబీఐ తన పనితీరు, సామర్థ్యంతో సామాన్య ప్రజానీకం నమ్మకాన్ని సైతం చూరగొందని అన్నారు. ఏదైనా కేసు పరిష్కారం కోసం సీబీఐకి అప్పగించాలనే డిమాండ్ ఇప్పటికీ వినిపిస్తూనే ఉందని అన్నారు. సోమవారంనాడిక్కడ జరిగిన సీబీఐ డైమండ్ జూబ్లీ వేడుకల కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ, వృత్తిపరమైన నిబద్ధత, సమర్థత కలిగిన సీబీఐ వంటి సంస్థలు లేకుండా అభివృద్ధి భారతాన్ని నిర్మించడం సాధ్యం కాదని, ఈ దిశగా సీబీఐపై అతిపెద్ద బాధ్యత ఉందని అన్నారు. మీరు ఎవరి మీద చర్యలు తీసుకున్నారో వారి గురించి మాట్లాడుతున్న వ్యక్తులు చాలా శక్తివంతులు. వాళ్లు ప్రభుత్వంలో, వ్యవస్థలో ఏళ్ల తరబడి ఉన్నారు. ఈరోజుకు కూడా వాళ్లు

మిగతా... 2లో



## కూల్‌రూఫ్‌లకు
# ప్రోత్సాహం...

- కూల్‌రూఫ్ పాలసీతో తగ్గనున్న విద్యుత్ ఛార్జీలు
- భవనాలకు కూల్‌రూఫ్‌తో మంచి ప్రయోజనాలు
- ప్రజల్లో విస్తృతంతగా ప్రచారం చేయాలి
- కూల్‌రూఫ్ పాలసీ విడుదల సందర్భంగా కెటిఆర్

హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజామంటలు): దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కూల్ రూఫ్ పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇది భవిష్యత్ తరాలకు ఉపయోగపడే కార్యక్రమమని చెప్పారు. ఇంటితోపాటు, గోడలను కూల్‌రూఫ్ ఉంచుకుంటే విద్యుత్ వినియోగం కూడా తగ్గుతుందన్నారు. మొదట తమ ఇంటిపై కూల్ రూఫ్ విధానం అమలుచేశామన్నారు. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ సీడీఎంఏ ఆఫీస్‌లో కూల్‌రూఫ్ విధానంపై ఆయన మాట్లాడారు. భవన యజమానులు ఎండవేడిమిని తగ్గించుకొనేందుకు సహజ విధానాలు పాటించేలా రూపొందించిన తెలంగాణ కూల్‌రూఫ్ పాలసీ 2023–28ని మంత్రి కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. దేశం మొత్తంలోనే హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ ఉందని చెప్పారు. హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలు దేశంలో ఎక్కడా లేవని స్పష్టం చేశారు. టీఎస్ బీపాస్‌తో దేశంలో ఎక్కడాలేని విధంగా భవన నిర్మాణ అనుమతులు ఇస్తున్నామని వెల్లడించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా 240 కోట్ల మొక్కలు నాటి సంరక్షిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది హైదరాబాద్‌లో 5 చదరపు కిలోమీటర్ల కూల్ రూఫ్ అమలు చేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లన్నిటిపై కూల్ రూఫ్ అమలు చేస్తామన్నారు.

మిగతా... 2లో

## మోడీని నిలువరించే సత్తా..
# బిఆర్ఎస్‌కే ఉంది



- అందుకే కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశం
- దేశంలో కాంగ్రెస్ పని కూడా అయిపోయింది
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్ రెడ్డి

నల్లగొండ,ఏప్రిల్3(ప్రజామంటలు): మోడీ దుర్మార్గాలను నిలువరించేందుకే బీఆర్ఎస్‌గా దేశ రాజకీయాల్లోకి అడుగుపెట్టామని, దేశమంతా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కోసం ఎదురుచూస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ దాదాపు అంతర్ధానమైనట్లేనని మంత్రి అన్నారు.గుర్రంపూడ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే నోముల భగత్

మిగతా... 2లో



## కార్పోరేట్ల కోసమే లీకేజీలు

- పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని ప్రభుత్వం
- లీకేజీల జాతర నడుస్తోందన్న బండి సంజయ్

హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజామంటలు): రాష్ట్రంలో పరీక్షలను కూడా సక్రమంగా నిర్వహించలేని దద్దమ్మ ప్రభుత్వం ఉందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. పేపర్ల లీకేజీలు జరుగుతున్న కెసిఆర్‌లో చలనం లేదని మండిపడ్డారు. పదవ తరగతి తెలుగు పేపర్ లీక్ కావడం అత్యంత దురదృష్టకరమని బండి సంజయ్ అన్నారు. కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ యాజమాన్యాలకు ప్రభుత్వం తొత్తుగా మారి ఇలాంటి నీచపు చర్యలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు కలుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వంలో పరీక్షల లీక్ సర్వసాధారణంగా

మిగతా... 2లో

## పేపర్ల లీకేజీ తేలకుండానే..
# మళ్లీ పరీక్షలా..!

- దోషులను కాపాడే యత్నంలో ప్రభుత్వ పెద్దలు
- ఈ వ్యవహారంలో అందరినీ విచారించాలి
- బోర్డును రద్దు చేసి..సిబిఐ విచారణకు ఇవ్వాలి
- కాకతీయలో విద్యార్థుల అరెస్ట్ దారుణం
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపాటు



హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజామంటలు): పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసులు తేల్చకుండా మళ్లీ పరీక్షలు పెడతామని మభ్య పెడు తున్నారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండి పడ్డారు. టిపిఎస్సీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి... కేసీఆర్, కేటీఆర్ మాటలు విని..మళ్లీ ఎగ్జామ్స్ పెట్టాలని చూస్తున్నారని, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఒకవైపు చైర్మన్ జనార్ధన్ రెడ్డికి, బోర్డుసభ్యులకు సిట్ అధికారులు నోటీసులు ఇస్తుంటే.. వాటికి సమాధానాలు ఇవ్వకుండా ఎగ్జామ్స్ పెడు తామంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జనార్ధన్ రెడ్డి చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని, పేపర్ లీకేజీలో ఉన్న వారి పేర్లను అమరవీరుల స్థూపం వద్ద బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వరంగల్

మిగతా... 2లో



# టెన్త్ పేపర్ లీకేజీ

- నేటినుంచి యధావిధిగా పరీక్షలు : పాఠశాల విద్యాశాఖ స్పష్టీకరణ
- టెన్త్ పేపర్ లీక్‌పై ఎన్ఎస్‌యూఐ ఆందోళన
- బోర్డు కార్యాలయం ముద్దడి : మంత్రి సబిత బర్తరఫ్‌కు డిమాండ్

హైదరాబాద్,ఏప్రిల్3(ప్రజామంటలు): వికారాబాద్ జిల్లా తాండూరులోని ప్రభుత్వ పాఠశాల–1లో సోమవారం ఉదయం తెలుగు ప్రశ్నాపత్రం బయటకు వచ్చిన నేపథ్యంలో మంగళవారం నాటి పరీక్ష వాయిదా వేసినట్లు సోషల్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఈ కథనాలపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ స్పందించింది. నేటి పదో తరగతి పరీక్ష వాయిదా పడలేదని

మిగతా... 2లో

## ప్రజానాడి




## సిసోడియా, పిళ్లైల కస్టడీ
# 17 వరకు పొడిగింపు



న్యూఢిల్లీ,ఏప్రిల్3(ప్రజామంటలు): లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాకు రోస్ అవెన్యూ కోర్టు షాకిచ్చింది. సిసోడియా జ్యూడిషియల్ కస్టడీని ఏప్రిల్ 17 వరకు పొడిగించింది. సిసోడియా రిమాండ్ ఏప్రిల్ 3 తో ముగియనుండటంతో అతడిని సీఐబీ అధికారులు కోర్టులో ప్రవేశ పెట్టారు. దర్యాప్తు కీలక దశలో ఉందని.. సిసోడియా కస్టడీని పొడిగించాలని సీబీఐ కోరింది. వాదనలు విన్న కోర్ట్ సిసోడియా కస్టడీని ఏప్రిల్ 17 వరకు పొడిగించింది. దీంతో సిసోడియా మరోసారి కస్టడీలోనే ఉండాల్సిన పరిస్థితి.ఇదే కేసులో మరో నిందితుడు అరుణ్ రామచంద్ర పిళ్ళై కస్టడీని ఏప్రిల్ 17 వరకు పొడిగించింది ఢిల్లీ కోర్టు. ఏప్రిల్ 3తో పిలళై కస్టడీ ముగియడంతో సిబిఐ కోర్టులో హాజరు పరిచారు ఈడీ అధికారులు. కస్టడీని పొడిగించిన కోర్టు.. ఏప్రిల్ 12న సీబీఐ కేసులో కోర్టులో హాజరుకావాలని ఉత్తర్వులు జారీ చేసింది.

## మంత్రి సబితా
# రాజీనామా చేయాలి

- బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు



హైదరాబాద్, (ప్రజామంటలు): పేపర్ లీకుల వ్యవహారం తెలంగాణ సర్కార్‌ను వీడటం లేదు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం దుమారం కొలిక్కి రాకముందే తాజాగా టెన్త్ ప్రశ్నాపత్రం వాట్సాప్‌లో హల్ చల్ చేసింది. దీంతో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. పరీక్ష జరుగుతుండగానే వికారాబాద్ జిల్లా తాండూరులోని ఓ పాఠశాలలో పదోతరగతి ప్రశ్నాపత్రం వాట్సాప్‌లో ప్రత్యక్షం కావడంపై బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పందించారు. ఈ వ్యవహారంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వంలో అన్ని లీకులేనని, ఈ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్

మిగతా... 2లో



## పోడు సమస్యలపై లబ్దిదారుల జాబితా
# శ్వేతపత్రం విడుదల చేయాలి

పోడు పట్టాలను వెంటనే అమలు చేయాలి

సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన మల్లు భట్టి విక్రమార్క

మంచిర్యాల,ఏప్రిల్3(ప్రజామంటలు): పోడుభూముల పట్టాలు, అర్హుల జాబితాపై శ్వేతపత్రం విడుదల చేయాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. వెంటనే పోడుపట్టాలు అందించాలన్నారు. దీనికి సంబంధించి

మిగతా... 2లో

## సూరత్ కోర్టులో రాహుల్‌కు
# దక్కని ఊరట

**మొదటిపేజీ తరువాయి..**
పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి ఊరట దక్కలేదు. రాహుల్‌కు విధించిన శిక్షపై స్టే ఇచ్చేందుకు సూరత్ సెషన్స్ కోర్ట్ నిరాకరించింది. అయితే బెయిల్ మాత్రం ఈ నెల 13 వరకూ పొడిగించింది. అలాగే విచారణను మే 3కు వాయిదా వేసింది.సూరత్ సెషన్స్ కోర్టుకు రాహుల్‌తో పాటు ఆయన సోదరి ప్రియాంక వాద్రా, కాంగ్రెస్ ముఖ్యమంత్రులు, గుజరాత్ కాంగ్రెస్ నేతలు, ఇతర సీనియర్ నేతలు తరలివచ్చారు. ఈ కేసులో సూరత్ కోర్ట్ బెయిల్ పొడిగించినా ఆయనకు న్యాయపరమైన చిక్కులు ఎదురుకానున్నాయి. పై కోర్టులు కనుక సూరత్ కోర్ట్ తీర్పును కొట్టేయకపోతే రాహుల్ ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయలేరు. అయితే సూరత్ కోర్ట్ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది.వివాదాస్పద వ్యాఖ్యలపై సూరత్ కోర్ట్ తీర్పు నేపథ్యంలో రాహుల్ ఇటీవలే ఎంపీ సభ్యత్వం కూడా కోల్పోయారు. రెండేళ్ల జైలుశిక్ష పొందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడింది. దీనికి సంబంధించిన లోక్‌సభ సెక్రటేరియట్ నుంచి సర్క్యులర్ జారీ అయింది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8(3) ప్రకారం ఆయనపై అనర్హత పడింది. సూరత్ కోర్ట్ తీర్పు ప్రకారం లోక్‌సభ సెక్రటేరియట్ ఆయనపై వెంటనే చర్యలకు దిగింది. కేరళలోని వయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్ గాంధీని సూరత్ కోర్ట్ ఆఫ్ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ దోషిగా తేల్చడంతో లోక్‌సభ సభ్యత్వం నుంచి అనర్హత వేటు పడింది. దోషిగా తేలిన 23 మార్చి 2023 నుంచి అనర్హత వర్తిస్తుంది.కర్ణాటకలోని కోలార్‌లో 2019 ఏప్రిల్ 13న ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్‌గాంధీ 'మోదీ' అనే ఇంటిపేరు ఉన్నవారందరూ దొంగలే అంటూ మోదీ 'కమ్యూనిటీని అవమానించారని బీజేపీ ఎమ్మెల్యే, గుజరాత్ మాజీ మంత్రి పూర్ణేశ్ మోదీ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. 2021 అక్టోబరులో రాహుల్‌గాంధీ ఈ కేసు విచారణ నిమిత్తం సూరత్ కోర్టుకు హాజరై వాంగ్మూలం ఇచ్చారు. రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలను ప్రధాని మోదీని ఉద్దేశించి చేసారు కాబట్టి.. వేస్తే ప్రధాని దీనిపై కోర్టును ఆశ్రయించి ఉండాల్సిందని, పూర్ణేశ్ మోదీ కాదని రాహుల్ తరపు న్యాయవాది వాదించారు. అలాగే.. మోదీ అనే 'కమ్యూనిటీ'లేదు కాబట్టి అసలు ఈ కేసు చెల్లదని కోర్టుకు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అవినీతిని బయటపెట్టడం తప్పు.. రాహుల్ వ్యాఖ్య వెనుక వేరే ఎలాంటి దురుద్దేశాలూ లేవని వెల్లడించారు. రాహుల్ తన వ్యాఖ్యలను ప్రధాని మోదీ, నీరవ్ మోదీ, విజయ్ మాల్యా, మేహుల్ చోక్సీ, అనిల్ అంబానీకి పరిమితం చేసుకుని ఉండాల్సింది. కానీ, ఆయన ఉద్దేశపూర్వకంగానే 'మోదీ' అనే ఇంటిపేరు కలిగి ఉన్న వ్యక్తులకు బాధకలిగించే వ్యాఖ్యలు చేశారు. క్రిమినల్ పరువునష్టానికి పాల్పడ్డారు' అని న్యాయమూర్తి వర్మ తన తీర్పులో పేర్కొన్నారు. తన వ్యాఖ్యల ప్రభావం ప్రజల్లో ఎంతగా ఉంటుందనే విషయం.. దాని ద్వారా ఏమేరకు ప్రయోజనాలు పొందగలననే విషయం కూడా ఆయనకు తెలుసని తీర్పులో వ్యాఖ్యానించారు.

2018లో రాహుల్ చేసిన 'చౌకీదార్ చోర్‌హై' వ్యాఖ్యల విషయంలో సుప్రీంకోర్టు చేసిన సూచనల గురించి.. అప్పట్లో రాహుల్ బేషరతు క్షమాపణలు చెప్పిన విషయాన్ని కూడా న్యాయమూర్తి ప్రస్తావించారు.

రాహుల్ వ్యాఖ్యల వల్ల.. ఫిర్యాదిదారుకు ఎలాంటి బాధ, నష్టం కలగలేదని, రాహుల్ గతంలో ఎలాంటి కేసుల్లోనూ దోషి కాదని.. కాబట్టి తేలికపాటి శిక్ష విధించాలని రాహుల్ న్యాయవాది చేసిన వ్యాఖ్యలతో కూడా న్యాయమూర్తి ఏకీభవించలేదు. కాగా.. తీర్పు వెలువడే సమయంలో నాడు రాహుల్ కోర్టులోనే ఉన్నారు. రాహుల్ తాను చేసే ప్రకటనల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సుప్రీంకోర్టు గతంలోనే సూచించింది. అయినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు లేదు. ఆయన సిట్టింగ్ పార్లమెంటు సభ్యుడు. ఒక ఎంపీగా.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పుడు తీవ్రమైన విషయం. ఎంపీల ప్రకటనలకు విస్తృత ప్రభావం ఉంటుంది. ఈ కోణంలో చూస్తే ఆయన చేసిన నేరం మరింత తీవ్రమైనది. దీనికి తక్కువ శిక్ష విధిస్తే.. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపినట్లవుతుందని కోర్టు వ్యాఖ్యానించింది.

ఇవే వివాదాస్పద వ్యాఖ్యలపై సూరత్ కోర్ట్ తీర్పు నేపథ్యంలో ఢిల్లీలో ఆయన ప్రస్తుతం ఉంటోన్న ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలని లోక్‌సభ హౌజింగ్ కమిటీ నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్ 22లోగా ఆయన తన బంగళాను ఖాళీ చేయాల్సి ఉంటుందని నోటీసుల్లో పేర్కొన్నారు. 2014 నుంచి రాహుల్ ఢిల్లీ 12 తుగ్లక్ లేన్ లోని ప్రభుత్వ బంగ్లాలో ఉంటున్నారు.

## కూల్‌రూఫ్‌లకు ప్రోత్సాహం...

**మొదటిపేజీ తరువాయి..**
2030 నాటికి రాష్ట్రంలో 200 చదరపు కిలోమీటర్ల కూల్ రూఫ్ టాప్ ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 600 చదరపు గజాలు, అంతకంటే ఎక్కువ స్థలంలో కట్టే భవనాలకు కూల్ రూఫ్ ఏర్పాటును తప్పనిసరి చేస్తామని వెల్లడించారు. కూల్‌రూఫ్ వల్ల మీటరుకు రూ.300 మాత్రమే ఖర్చవుతుందని చెప్పారు. కూల్‌రూఫ్ పెయింట్ వేయడం వల్ల కరెంటు చార్జీలు ఆదా అవుతాయని



చెప్పారు. ఇప్పటికే కట్టిన భవనాలపై కూడా కూల్‌రూఫ్ విధానం అమలుచేయొచ్చని వెల్లడించారు. ఈ పాలసీలో భాగంగా రాష్ట్రంలో కూల్‌రూఫ్‌ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని, అనుసరిం చేవారికి ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడించారు. పాలసీలు, చట్టం చేయడం చాలా సులువని, కానీ వాటిని అమలు చేయడం చాలా కష్టంతో కూడుకున్న పని అన్నారు. విద్యుత్ వాహనాల వినియోగం పెరగాలనేది సీఎం కేసీఆర్ ఆశయమని తెలిపారు. భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్‌కు హైదరాబాద్‌లో రెండు ప్లాంట్‌లు ఏర్పాటుచేశామని మంత్రి కేటీఆర్ అన్నారు. నాలుగు ఓట్లు వస్తాయని కూల్ రూఫ్ పాలసీ విధానం తేవడం లేదని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక ఆఫీస్ స్పేస్ హైదరాబాద్‌లోనే ఉందని.. మన హైదరాబాద్ స్టోరీ ఇప్పుడే మొదలైందని, టీఎస్ బి పాస్ విధానంతో ముందుకు వెళ్తున్నామన్నారు.

దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం కూల్ రూఫ్ పాలసీ తెస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. 2030 నాటికి హైదరాబాద్‌లో 200 చదరపు కిలోమీటర్లు, మిగతా ఏరియాలో 100 చదరపు కిలోమీటర్లు కూల్ రూఫింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం ఆదాయం కోసం ఈ పాలసీ తేవడం లేదన్నారు. త్వరలో మననగరం కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. బిల్డింగ్ నిర్మాణ వ్యర్థాల రీయూజ్ చేయడానికి బిల్డర్లు సహకరించాలని కోరుతున్నానన్నారు. రాజకీయాల కోసం పాలసీ తేవడం లేదని.. భవిష్యత్ తరం కోసం రూఫ్ పాలసీ తెస్తున్నామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## స్వమిత్వ పథకాలన్ని అమలు చేయండి
### సిఎం కెసిఆర్‌కు కిషన్ రెడ్డి లేఖ

**హైదరాబాద్,ఏప్రిల్3 (ప్రజామంటలు):** గ్రామీణ ప్రాంతాల్లో ఆస్తి ధ్రువీకరణ పత్రాలను అందించే స్వమిత్వ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని సీఎం కేసీఆర్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. దేశవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతున్న ఈ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం కూడా 2022 ఏప్రిల్19న కేంద్రంతో అవగాహనా ఒప్పందాన్ని చేసుకుందని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని 5 గ్రామాలలో డ్రోన్ సర్వేను విజయవంతంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఆస్తులకు సంబంధించిన మ్యాపులను రూపొందించిందని, ప్రస్తుతం ఈ మ్యాపులకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను రూపొందించి, హక్కుదారులకు పంపిణీ చేయవలసిన ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం వైపు నుంచి మిగిలింద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు విజయవంతంగా పూర్తయిన సందర్భంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకాన్ని అమలు చేయాలని 2022 జూలై 29న కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖకు సంబంధించిన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి లేఖను రాశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఈ విషయంలో ఎటువంటి ముందడుగూ పడకపోవడం దురదృష్టకరమని తెలిపారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసినట్లయితే ధరణి పోర్టల్ నందు ఎదురవుతున్న సమస్యల నుంచి తెలంగాణ ప్రజలు బయటపడొచ్చన్నారు.

# పంజాబ్‌లో రోడ్డెక్కిన రైతులు

**మొదటిపేజీ తరువాయి..**
పంజాబ్ రైతులు నిరసనబాట పట్టారు. ఆదివారం నుండి చేపట్టిన వీరి నిరసనలు సోమవారం కూడా కొనసాగాయి. కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ (కెఎంఎస్‌సి) ఆధ్వర్యంలో చేపట్టిన 'రైల్ రోకో' కారణంగా సోమవారం ఆరు రైళ్లు రద్దయ్యాయని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ రైల్ రోకో కారణంగా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాలోని బటాలా రైల్వేస్టేషన్‌లో ఆరురైళ్లు రద్దయ్యాయి.అమృత్‌సర్ – పఠాన్‌కోట్ సెక్షన్‌లో పఠాన్‌కోట్ టు వెర్కా, అమృత్‌సర్ టు పఠాన్‌కోట్, అమృత్‌సర్ టు ఖాడియన్ పాసింజర్ ట్రైన్ సహా ఆరు రైళ్లు రద్దయినట్లు అధికారులు తెలిపారు. ఇక సోమవారం బాటాలా రైల్వే స్టేషన్‌లోని రైల్వే ట్రాక్‌పై రైతులు తమ ట్రాక్టర్లను నిలిపి పంజాబ్ ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఃూగా, రోడ్డు ప్రాజెక్టుల కోసం సేకరించిన తమ భూములకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని, ప్రతికూల వాతావరణం కారణంగా నష్టపోయిన పంటలకు రూ. 50 వేలు ఇవ్వాలని, గోధుమలు సేకరించే నిబంధనలలో సడలింపు చేయాలని, వ్యవసాయ రుణాలపై వడ్డీ మాఫీ చేయాలని, రుణ వాయిదాలను ఆరు నెలలు వాయిదా వేయాలనే డిమాండ్లతో పంజాబ్ రైతులు ఆదివారం నిరవధిక నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా కెఎంఎస్‌సి ప్రధాన కార్యదర్శి సర్వన్ సింగ్ పంధర్ మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి మా సమస్యలపై జోక్యం చేసుకొని వాటిని పరిష్కరించాలని మేము కోరుతున్నాము. అలాగే ప్రతికూల వాతావరణం కారణం పంట నష్టపోయిన రైతులకు ఆప్ ప్రభుత్వం పరిహారం ఇవ్వాలి. పంట నష్టాన్ని అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గిర్దావరీ (ఆదాయ సర్వే) ప్రక్రియను వేగవంతం చేయాలి. రైతులకు వీలైనంత త్వరగా పరిహారం అందేలా చూడాలి' అని ఆయన డిమాండ్ చేశారు. ఇక సోమవారం జరిగిన రైల్ రోకో కారణంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. దీంతో గురుదాస్‌పూర్ జిల్లా డిప్యూటీ కమిషనర్, బటాలా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కెఎంఎస్‌సి సంఘ నాయకులతో చర్చలు జరిపినట్లు పంధర్ పేర్కొన్నారు. ఇప్పటికే ఆప్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో అననుకూల వాతావరణ మార్పుల కారణంగా నష్టపోయిన నష్టపరిహారాన్ని 25 శాతం పెంచింది.

# సీబీఐతో జాగ్రత్త..!

**మొదటిపేజీ తరువాయి..**
కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారు. కానీ మీరు మీ పని మీదే దృష్టి ఉంచండని, అవినీతిపరులైన ఏ ఒక్కరినీ వదలకండి అని సీబీఐకి మోదీ దిశానిర్దేశర చేశారు. సీబీఐ



వంటి సమర్ధవంతమైన సంస్థలు, వృత్తినిపుణులు లేకుండా దేశం ముందుకు వెళ్లలేదని, బ్యాంకు మోసాల నుంచి వణ్యప్రాణుల సంబంధిత మోసాల వరకూ సీబీఐ పని అనేక రెట్లు పెరుగుతూనే ఉందని, అయితే అవినీతి రహిత భారతదేశాన్ని రూపొందించడమే సీబీఐ ప్రధాన బాధ్యత అని అన్నారు. పదేళ్ల క్రితం, ఎంత పెద్ద అవినీతి చేస్తే అంత గొప్ప అన్నంతగా పోటాపోటీ ఉండేదని, ఆ సమయంలో చాలా పెద్ద కుంభకోణాలు వెలుగు చూశాయని, అయితే వ్యవస్థ తమకు దన్నుగా ఉందనే కారణంగా నిందితులు భయపడేవారు కాదని మోదీ అన్నారు. 2014 తర్వాత తాము అవినీతి, నల్లధనం వెలికితీతపై యుద్ధప్రాతిపదికపై పనిచేశామని చెప్పారు. సీబీఐ అధికారులు సమర్ధవంతంగా పనిచేయండి. ఎంతటి శక్తివంతులైన వ్యక్తులకైనా బెదరవలసిన పని లేదని మోదీ సూచించారు. ప్రజాస్వామ్యం, న్యాయానికి అవినీతి పెద్ద అవరోధమని, అవినీతి ముక్త భారతంలో సీబీఐ పాత్ర కీలకమని అన్నారు. అవినీతిపై పోరాటానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అవినీతిని సహించ రాదనేది ప్రభుత్వం, ప్రజల కోరక అని ఆయన చెప్పారు. పేద ప్రజల హక్కులను అవినీతి ఊడలాక్కుంటుందని, అనేక మంది నేరగాళ్లుగా మారడానికి దారితీస్తుందని చెప్పారు. బ్లాక్ మనీ, బినామీ ఆస్తులపై తమ ప్రభుత్వం కొరడా ఝుళిపించిందని, అవినీతికి దారితీసే పరిస్థితులపైనా పోరాడుతోందని అన్నారు.

## మోడీని నిలువరించే సత్తా..బిఆర్ఎస్‌కే ఉంది

**మొదటిపేజీ తరువాయి..**
ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం మంత్రి జగదీశ్ రెడ్డి, ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రామ చంద్రనాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేశ రాజకీయాల గురించి మాట్లాడిన జగదీశ్ రెడ్డి.. ప్రధాని మోడీ, కాంగ్రెస్ పార్టీలపై ధ్వజమెత్తారు. దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రధాన ప్రతిపక్షం లేకుండపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ జీవచ్చంలా మారిందని.. రాహుల్ గాంధీనీ తొలగిస్తేనే కాంగ్రెస్‌కు సోయి లేదని అన్నారు. రాహుల్ గాంధీని పార్ల మెంట్ నుంచి తొలగిస్తే ఆ పార్టీకి సోయి లేకుండా



పోయిందని, ఆ పార్టీ జీవచ్ఛవంలా మారింది అనేందుకు ఇంతకంటే పెద్ద నిదర్శనం అక్కర్లేదన్నారు. ఇప్పటికే మోడీ పాలనపై మాహారాష్ట్ర నుంచి బీఆర్ఎస్ పార్టీ విప్లవం మొదలుపెట్టింది. ఉత్తరప్రదేశ్ రైతాంగం.. కేంద్రంపై తిరుగు బాటుకు శ్రీకారం చుట్టిందని వెల్లడించారు. రైతుభీమా కోసం సరిహద్దు రాష్ట్రాల రైతులు తెలంగాణాలో భూములు కొంటు న్నారని చెప్పుకొచ్చారు. మోడీ పాలనలో గుజరాత్ లోనూ దారిద్యం పెరిగిపోయింది. 27 రాష్ట్రాల్లోని ప్రజలు రోజుకు ఒక్క పూట భోజనం చేస్తున్నారు. దేశంలో ఇప్పటికీ 35 నుండి 40 శాతం మంది ప్రజలు పస్తులుంటున్నారని మండి పడ్డారు. ఈయన పాలనలో దారిద్యం విలయతాం డవం చేస్తుంటే చూడలేకపోతున్నామని జగదీశ్ రెడ్డి అన్నారు. భారత్.. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల కంటే దైన్యస్థితిలో ఉందని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాల్లో భాగంగా సోమవారం నాగార్జున సాగర్ నియోజకవర్గ పరిధిలోని గుర్రంపోడు మండల కేంద్రంతో పాటు దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని పీఏపల్లి మండలం అంగడిపేటలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనా లకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నోముల భగత్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మోడీ దుర్మార్గాలను నిలువరించేందుకే టీఆర్ఎస్.. బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిందన్నారు. యావత్ భారతదేశం సీఎం కేసీఆర్ కోసం నిరీక్షిస్తుందన్నారు. మహారాష్ట్రతో సహా భారతదేశంలోనీ రైతాంగం, రైతు సంఘాల ప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరేందుకు బారులు తీరుతున్నా రన్నారు. ఇప్పటికే మోడీకి వ్యతిరేకంగా మహారాష్ట్రలో రైతు విప్లవం మొదలైందని, మధ్యప్రదేశ్ మీదుగా ఉత్తరప్రదేశ్‌కు చేరుకొని అక్కడ తిరుగుబాటుకు శంఖారావం పూరిస్తున్నా రన్నారు. రైతుబీమా కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఆనుకొని ఉన్న సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రైతాంగం గుంట, అరగుంట భూములు కొనుగోలు చేయడంతో పాటు తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ కోసం బోర్లు వేసుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు.

27 రాష్ట్రాల్లో ఇప్పటికీ ఒక్క పూట పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కపూట భోజనాలకే పరిమితమై దేశంలో పస్తులుంటున్న వారి శాతం 35 నుంచి 40 శాతానికి చేరుకుందన్నారు.

## పోడు సమస్యలపై లబ్దిదారుల జాబితా
# శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి)
లబ్దిదారుల జాబితా విడుదల చేయాలని సిఎం కెసిఆర్‌కు లేఖ రాశారు. మంచిర్యాల జిల్లాలో భట్టి హాత్ సే హాత్ జోడో యాత్ర కొనసాగుతోంది. ఆదివారం మండలంలోని దాంపూర్ నుంచి బూరుగుపల్లి, పోతనపల్లి గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. సోమవారం మందమర్రి టౌన్‌లో యాత్ర కొనసాగుతోంది. యాత్రలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కుభట్టి విక్రమార్క సోమవారం బహిరంగ లేఖ రాశారు. లేఖలో పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 18రోజులుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పాదయాత్ర చేస్తున్నాను..ఏ ఊరికి వెళ్లినా పోడు రైతులు పట్టాల కోసం ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన పత్రాలు తప్ప మళ్ళీ రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోడు రైతులందరికి పట్టాలు ఇవ్వాలి..వారిపై ఉన్న కేసులను ఎత్తేయాలని భట్టి విక్రమార్క లేఖలో పేర్కొన్నారు. యాత్రలో పాల్గొనేందుకు మందమర్రి కాంగ్రెస్ నాయకులు తరలి వెళు న్నారు. కొన్నేళ్లుగా అదివాసులు, గిరిజనులు పోడు భూముల సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పోడు భూములకు సంబంధించిన అనేక సమస్యలను భట్టి తన లేఖలో ప్రస్తావించారు.

అదివాసులు, గిరిజనులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ప్రకటనలు నీటి మీద రాతలు లాగా మిగిలిపోయాయని అన్నారు భట్టి. పోడు భూములపై పరిష్కారం చూపకపోతే తాము పోరాటాలు చేస్తామని చెప్పారు. అదివాసులు, గిరిజనులు రోడ్ల మీదికి రాకముందే సమస్యను పరిష్కారిం చాలని కోరారు.

## కరీంనగర్ కమీషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో..
# ఈనెల 11 మెగా జాబ్ మేళా

**కరీంనగర్ ఏప్రిల్ 04 (ప్రజామంటలు):** కరీంనగర్ కమీషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఈనెల 11న ఉచిత మెగా జాబ్ మేళా ను నిర్వహించనున్నట్లు కమీషనర్ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా గీతాభవన్ చౌరస్తా సమీపంలోని పద్మనాయక కళ్యాణమండపం ఆవరణలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 10తరగతి ఉత్తీర్ణులై ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, పిజి, ఫార్మసి, బిటెక్, యంటిక్, యంబిఏ, యంసిఏ చదివిన అభ్యర్థులు దాదాపు 5వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందనీ. విప్రో, జెన్ ప్యాక్, టాటా



సర్వీసెస్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసిఐసిఐ, ఇండిగో ఎయిర్ లైన్స్ గూగుల్ పే, రిలయన్స్ జియో కంపెనీలతోపాటు దాదాపు 120 ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తిగల అభ్యర్థులు పైన పేర్కొన్న విద్యార్హతలు ఉన్నవారు సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ జాబిమేళాకు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## కార్పొరేట్ల కోసమే లీకేజీలు

**మొదటిపేజీ తరువాయి..**
మారినట్లు కన్పిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పరీక్షలు వస్తే లీక్‌ల జాతర నడుస్తోందని విమర్శించారు. పరీక్షలు కూడా సక్రమంగా నిర్వహించలేని చేతగాని ప్రభుత్వం ఇంకా కొనసాగుతుండటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ చేతగానితనం విద్యార్థుల జీవితాలకు శాపంగా మారిందన్నారు. ఈ పేపర్ లీక్‌తో ప్రభుత్వ, చిన్న చిన్న ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నాలజీని పేపర్ లీక్ కోసం ఉపయోగించుకుంటున్నా నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైం దన్నారు. పేపర్ లీక్‌కి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు విద్యార్థుల జీవితాలను దెబ్బతీస్తున్నాయని మండిపడ్డారు. టెన్త్ పరీక్షలు 90 శాతం సిలబస్‌తో ఒకే పేపర్ గా పరీక్ష నిర్వహించడంవల్ల విద్యార్థుల్లో ఇప్పటికే ఒత్తిడి కన్పిస్తోందన్నారు. ఈ లికేజ్ ఘటనతో విద్యార్థుల్లో మరింత గంధరగోళం నెలకొందని బండి సంజయ్ అన్నారు. మిగిలిన పరీక్షలైనా ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు రాసేలా పకడ్బందీగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థులంతా టెన్షన్‌కు గురికాకుండా ధైర్యంగా పరీక్షలకు ప్రిపేర్ కావాలన్నారు. 10వ తరగతి తెలుగు పేపర్ లీక్‌పై న్యాయ నిపుణులతో చర్చించి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ లీక్ వెనకాల ఎంతటి వారున్నా వదిలిపెట్టవద్దన్నారు. బాద్యులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# టెన్త్ పేపర్ లీకేజీ

**మొదటిపేజీ తరువాయి..**
పాఠశాల విద్యాశాఖ స్పష్టం చేసింది. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. మంగళవారం నుంచి ఈ నెల 13వ తేదీ వరకు అన్ని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేసింది. ఇక తెలుగు ప్రశ్నాపత్రాన్ని వాట్సాప్ ద్వారా బయటకు పంపిన వ్యవహారంలో నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ప్రకటించారు. ప్రశ్నాపత్రాన్ని బయటకు పంపిన ఉపాధ్యాయుడు బందప్ప, మరో ఇన్విజిలేటర్ సమ్మప్ప, చీఫ్ సూపరింటెండెంట్ శివకుమార్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ గోపాల్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఆదేశాలు జారీ చేసినట్లు శ్రీ దేవసేన తెలిపారు.

**టెన్త్ పేపర్ లీక్‌పై ఎన్ఎస్‌యూఐ ఆందోళన**

టెన్త్ పేపర్ లీక్ ఘటనకు నిరసనగా ఎన్ఎస్ యూఐ ఆందోళనకు దిగింది. అబిడ్స్‌లోని బోర్డు ముందు రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది. ఆందోళన కారులు బోర్డు గేటును ధ్వంసం చేశారు. కార్యాలయంపైకి కోడి గుడ్లు విసిరారు. మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను చెట్టుకు ఉరి వేసి తగులబెట్టేందుకు ప్రయత్నించగా పోలీసులు



అడ్డుకు న్నారు. పోలీసులను తోసివేసి దిష్టిబొమ్మను దహనం చేశారు నాయకులు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, ఎన్ఎస్ యూఐ నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో బల్మూరి వెంకట్ సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజ్ పై సమగ్ర విచారణ జరిపించాలంటూ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. తక్షణమే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు..లేకపోతే ప్రగతి భవన్ కు ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. వికారాబాద్ తాండూరులో టెన్త్ పేపర్ లీక్ అయినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. వికారాబాద్ జిల్లా తాండూ రులో స్కూల్ అసిస్టెంట్ సందప్ప మొబైల్ నుంచి తెలుగు పేపర్ లీక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. పేపర్ లీక్‌లో ముగ్గురు అధికారులు సూపరింటెండెంట్, డిపార్ట్ మెంట్ ఆఫీసర్, ఇన్విజిలేటర్ ను సస్పెండ్ చేశారు .పేపర్ లీక్ పై అధికారులు పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నారు.

## మంత్రి సబితా
# రాజీనామా చేయాలి

**మొదటిపేజీ తరువాయి..**
చేశారు. కాగా ఇప్పటికే టీఎస్‌పిఎస్సీతో సహా అనేక సమస్యలతో విద్యాశాఖ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటుండగా మరోసారి అదేశాఖలో ప్రశ్నాపత్రం బహిర్గతం కావడంతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి శాఖను వివాదాలు వీడటంలేదనే టాక్ వినిపిస్తోంది.ఎదుర్కొంటుండగా మరోసారి అదేశాఖలో ప్రశ్నాపత్రం బహిర్గతం కావడంతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి శాఖను వివాదాలు వీడటంలేదనే టాక్ వినిపిస్తోంది.

## పేపర్ల లీకేజీ తేలకుండానే..
# మళ్లీ పరీక్షలా..!

(మొదటి పేజీ తరువాయి)
కాకతీయ యూనివర్శిటీలో నిరుద్యోగ భరోసా కార్యక్రమం చేపట్టిన విద్యార్థులను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు . కేయూ విద్యార్థులు మీటింగ్ పెడితే కేసులు పెడుతారా..? అని ప్రశ్నించారు. విద్యార్థులను నిర్బంధించడం దారుణమన్నారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఒక్కరోజైనా సీఎం అడుగు పెట్టారా..? అని ప్రశ్నించారు. ఓట్ల కోసం తాను కేయూ రాలేదని వివరణ ఇచ్చారు. విద్యార్థి నాయకులను ఉగ్రవాదుల కంటే దారుణంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లిని కాపాడుకోవడం కోసం విద్యార్థులు మీటింగ్ పెట్టారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. బయట సమస్యలు లేకుంటే ఇక్కడ నాన్ బోర్డర్లు ఉండరని చెప్పారు. ఇలాంటి సీఎం ఉంటే లీకులు కాకుంటే మరేం అవుతాయని సెటైర్ వేశారు. సర్వీస్ కమిషన్‌ను రద్దు చేయాలని రాష్ట్రపతికి లేఖ రాశానని చెప్పారు. కేసీఆర్ కు ఇప్పుడు ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేదన్నారు. లక్షకుపైగా ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కేవలం 80 వేల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారని చెప్పారు. రాత్రికి రాత్రి జనార్ధన్ రెడ్డిని చైర్మన్ చేయడం వెనుక ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకేజీ కేసును సీబీఐకి అప్పగించి సమగ్ర విచారణ జరపించాలని లేఖలో పేర్కొన్నారు. లీకేజీ వెనుక ముఖ్యమంత్రి కార్యాలయం పాత్ర ఏమిటో తేల్చాలని, ప్రస్తుత కమిషన్‌ను భర్తరఫ్ చేయాలని రాష్ట్రపతిని ప్రవీణ్ కుమార్ లేఖలో కోరారు.

## భీమదేవరపల్లి మండల మెపా అధ్యక్షుడిగా సుంచు రాంబాబు ఎంపిక

**భీమదేవరపల్లి ఏప్రిల్ 02 (ప్రజామంటలు):** మండల మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్ అధ్యక్షునిగా ములుకనూర్ గ్రామానికి చెందిన సుంచు రాంబాబు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులకు నియామక పత్రాలు మెపా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు భూమా బిక్షపతి ముదిరాజ్ అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా కొత్తకొండ గ్రామానికి చెందిన యటపోలు శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా ధర్మారం గ్రామానికి చెందిన నూనే సాంబరాజు ముదిరాజ్, కార్యదర్శిగా నూనే సంపత్ ముదిరాజ్, ట్రెజరర్ గా మారుపాక రవికుమార్ ముదిరాజ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సుంచు రాంబాబు మాట్లాడుతూ, ముదిరాజ్ ల అభివృద్ధి కోసం, రిజర్వేషన్ బీసి-డి నుండి బీసి-ఏ మార్పు కోరకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా నాయకులు రమేష్, కనకయ్య, ఇట్టబోయిన నాగరాజు, దొంతరవేన శ్రీకాంత్, గీకురు రాంబాబు, భూమ్ చిరంజీవి, రెడ్డి శ్రీనివాస్, పప్పు యుగందర్, పోలు శ్రీనివాస్, కనకయ్య, సురేందర్, సంపత్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**లింగాల ఘనపురం (ప్రజామంటలు):** జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన సముంద్రాల శ్రీనివాస్ (35) ఇటీవలే హఠాత్తుగా మరణించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, 100 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ పార్టీ నేలపోగుల ఎంపిటిసి డాక్టర్ గుగ్గిల్ల నర్సయ్య అందించారు. వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య, బండి సోమయ్య, గొల్ల కొమురయ్య, మైల ఉప్పలయ్య, సముద్రాల చంద్రమౌళి, సముద్రాల సోమశేఖర్, బోడ దావీదు, మల్యాల రాములు, మైల చిన్న సోమయ్య, మైల హరీష్, కమ్మరి సత్తయ్య, వడ్లకొండ సత్తయ్య, సముద్రాల రమేష్, కట్ల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆవుల హరీష్ రాజు, భాస్కర్, శివ శంకర్, బిక్షపతి, అబ్బయ్య, నాగరాజు పాల్గొన్నారు.



## యేసుక్రీస్తు నామంలో జయం

**రెవ.డాక్టర్ సంగాల పాల్సన్ రాజు**

**కరుణాపురం ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** లోక రక్షకుడు యేసుక్రీస్తు నామంలోనే జయం ఉందని క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్, ఫౌండర్ రెవ. డాక్టర్ సంగాల పాల్సన్ రాజు అన్నారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో ఆదివారం సొసైటీ ఆఫ్ క్రైస్ట్, కరుణాపురం ఆద్వర్యంలో జరిగిన మట్టల ఆదివారం సందర్భంగా పాల్సన్



రాజు ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీస్తు జననం మరణం అంతా ప్రపంచ మానవాళి కోసమేనని అన్నారు. యేసుక్రీస్తు జెరూసెలంలో ప్రవేశించిన నేటి రోజు నుండి పవిత్ర వారంగా ప్రపంచవ్యాప్తంగ జరుపుకుంటుందని అన్నారు. మట్టల ఆదివారం ఈస్టర్ డేకి ముందు చివరి ఆదివారం నాడు జరుపుకుంటారని వివరించారు. మినిస్ట్రీ కార్యదర్శి రెవ.డాక్టర్ జయప్రకాశ్ గోపు మాట్లాడుతూ.... యేసుక్రీస్తు శిలవ త్యాగం జ్ఞాపకం చేసుకోవాలన్నారు. యేసు మార్గంలో కొనసాగితే శాంతి,సమాదానము, ప్రేమ కలిగిన సమాజం ఆవిర్భవిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కరుణాపురం పురవీధుల గుండా ఆనాడు యేసుక్రీస్తు గాడిదపై కూర్చుని విజయోత్సవ ర్యాలీగా కొనసాగిన మాదిరిగా కజ్జూరమట్టలు పట్టుకుని ప్రదర్శన జయకరంగా కొనసాగింది. ఈ ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంగాల యిర్మియా, బ్రదర్స్ రవిపాల్, ప్రభాకర్, అంద్రెయ, సమూయేల్, హనోకు, సిస్టర్స్ ప్రిస్కిల్ల, తబిత, రాహేల్, యోహన్నపాల్, కరుణ్మయి, వాలంటీర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు పాలకుర్తి కవులకు ఆహ్వానం



**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పాలకుర్తి మండలం లోని బమ్మెర గ్రామానికి చెందిన కవి, కళాకారుడు మాన్యపు భుజందర్, మల్లంపల్లి గ్రామానికి చెందిన కవి రచయిత జిలకర వెంకన్న కు ఈ నెల 9, 10 తేదీలలో తిరుపతిలోని మహతి ఆడిటోరియం నందు 48 గంటల పాటుగా నిర్విరామంగా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో పాల్గొనడానికి ఆహ్వానం అందింది. కవిత గానం చేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రికలను వీరికి పంపారు. ఆహ్వానం పంపించిన శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమావతి కి సర్వోత్తమ నాయుడు కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశాలు

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అధికారులను ఆదేశించారు.



సోమవారం ప్రజావాణి కార్యక్రమం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి నిర్వహించారు. అధిక శాతం రెవెన్యూ శాఖ (33) దరఖాస్తులు రాగా జిల్లా ఆసుపత్రికి ఒకటి, డిఎస్ఓ ఒకటి, డీఈఓ 1, డిపిఆర్ఓ ఒకటి, డిఆర్డిఓ రెండు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రెండు, ఫిషరీస్ ఒకటి, ఇరిగేషన్ రెండు, ఎంపీడీవో దేవరుప్పల 1, మున్సిపల్ రెండు, ఐసిడిఎస్ రెండు, పోలీస్ నాలుగు, ఇలా మొత్తం కలిపి (52) దరఖాస్తులు ఈ సోమవారం వచ్చాయని ఆయన తెలిపారు ఈ దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మనసూరి, అధికారులు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్, అంబేద్కర్ జయంతుల ఉత్సవాల కమిటి చైర్మన్‌గా చిందు కులానికి అవకాశం ఇవ్వాలి

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ గా చిందు కులానికి అవకాశం కల్పించాలని కవి, గాయకులు, రాష్ట్ర చిందు హక్కుల పోరాట సమితి యువజన నాయకులు గజవెల్లి ప్రతాప్ కోరారు. ఈ సందర్భంగా జనగామలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. మాల, మాదిగ, దక్కలి, బెడ, బుడగజంగం, మాస్టిన్, మోచి, హొలియ, దాసరి, ఇతర ఎస్సీ కులాల సోదరులు గిరిజన కులాల సోదరులు సహకారం అందించాలని కోరారు. స్వాతంత్ర్యం సిద్ధించి 76 సంవత్సరాలు ఐనా ఇప్పటికీ ఎస్సీ లలో చాలా కులాలకు ప్రాధినిత్యం, గుర్తింపు, గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చిందు కులం మాదిగ ఆశ్రిత కులంగా ఉంటూ మాదిగ సోదరులు ఇచ్చే త్యాగంతో గ్రామాల్లో యక్షగానం ప్రదర్శిస్తూ జీవితం గడిపేవాళ్ళని, ఇప్పుడు కళాకారుల సంఖ్య తగ్గి గ్రామాల్లో యక్షగానం చెప్పడం తక్కువ అయ్యిందని, చివరి తరం మాత్రమే మిగిలి ఉందని తెలిపారు.మిగతా వాళ్ళు చదువుతూ, వివిధ రకాల పనులు చేస్తూ పూట గడుపుతున్నారన్నారు. రాజ్యాంగంలోని అన్ని షెడ్యూల్డ్ కులాలు సమానం ఐనప్పటికీ షెడ్యూల్డ్ కులాలు అందుకునే ప్రభుత్వ ఫలాలు మాత్రం చిందులకు వరకు రావని, నేడు రాష్ట్రం మొత్తం కూడా ఓటు బ్యాంక్ రాజకీయం జరుగుతుందని, ఈ క్రమంలో తక్కువ సంఖ్య ఉన్న అనేక షెడ్యూల్డ్ కులాలు బలి అయ్యి పోతున్నాయన్నారు. ఎక్కువ సంఖ్య ఉన్న కులాలు కాస్తో కూస్తో లబ్ధి చెంది రాజకీయ,ఆర్థిక రంగాల్లో రాణిస్తున్నారని, సామాజిక చైతన్యం లేని చిందు జాతి అత్యంత వెనకబాటుకు గురౌతుందని అన్నారు. రాజకీయ నాయకులకు మొర పెట్టుకుంటే ఓట్ల సంఖ్య చూస్తున్నారని, ప్రభుత్వ అధికారులకు మొర పెట్టుకుంటే దాట వేస్తున్నారని,ఎస్సీ కార్పొరేషన్ రుణాల విషయంలో కూడా లబ్ధి చేకురటం లేదన్నారు. గైడ్లైన్స్ ప్రకారం ముందుగా ఎస్సీ లలో హెచ్.ఐ.వి. రోగులకు, తర్వాత వికలాంగులకు, వితంతువులకు, తక్కువ సంఖ్య ఉండి అభివృద్ధి చెందని కులాలకు ముందుగా కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి కానీ దీనికి విరుద్ధంగా ఇప్పుడు ఎంపిక జరుగుతుందన్నారు. దళితబందు విషయానికి వస్తే మొదటి విడతలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజక వర్గం చెన్నరావుపేట్ మండలం లింగగిరి గ్రామంలో ఒక యూనిట్ మంజూరు చేసి రెండు చిందు కుటుంబాలకు ఇచ్చారన్నారు. అదే ఊరిలో మిగతా ఎస్సీ కులాలకు మాత్రం ఎవరి యూనిట్ వారికే ఇచ్చారని, ఇలా అన్ని రంగాలలో ఎస్సీ కులాలలో మాకు అన్యాయం జరుగుతుందని వివరించారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవాన్ రామ్,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఇప్పటి వరకు కన్వీనర్/ చైర్మన్ గా చేసిన వర్గాలకు కాకుండా ఇప్పటి వరకు కనీస ప్రాతినిథ్యం లేని చిందు కులానికి ఈ సారి జనగామ జిల్లాలో అవకాశం కల్పించుటలో ఎస్సీ, ఎస్టీ సోదరులు పెద్ద మనసుతో సహకరించాలని ప్రతాప్ కోరారు.



## అంబర చుంబితం.. అంజన్న స్మరణం

- అవధులు దాటిన భక్తి పారవశ్యం

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

**ధర్మపురి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం సోమ వారం భక్తి పారశ్యంతో పొంగి పోయింది. క్షేత్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో చైత్ర పౌర్ణమి హన్మజ్జయంతి జరుపుకుంటున్న నేపథ్యంలో... సుదూర ప్రాంతాల నుండి సనాతన వారసత్వ సాంప్రదా యాచరణలో భాగంగా విచ్చేసిన భక్త, యాత్రిక జనం భగవన్నామ స్మరణలతో, జయజయ ధ్వానాలతో క్షేత్రం ప్రతిధ్వనించింది. ముఖ్యంగా పావు మండల దీక్షాపరులైన హన్మాన్ భక్తుల భక్తి పారవశ్యం అవధులు దాటి ఆలౌకిక ఆనందాన్ని ఆస్వాదింప జేసింది. ఉదయా త్పూర్వం నుండే దూర ప్రాంతాల నుండి ప్రయివేటు వాహనాలు, బస్సులలో క్షేత్రానికి చేరుకున్న భక్తులు, పవిత్ర గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, ప్రధానా లయాల ముందు బారులుతీరి వేచి ఉండి దైవ దర్శనాలు చేసు కున్నారు. విశేషించి దేవస్థానం లోని ప్రసన్నాంజనేయ మందిర ప్రాంగణాన నిర్వహి చిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఒద్దిపర్తి నర్సింహమూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో హన్మాన్ భక్తులు దైవాశీస్సులు పొందారు. ఇది వరకే దీక్ష బూనిన, స్వీకరించిన హన్మాన్ దీక్షాపరులైన భక్తులతో ఆంజనేయ ఆలయం కిటకిట లాడింది. ఇటీవలి కాలంలో ధర్మపురి దేవస్థానంలో సాంప్రదాయ రీతిలో హన్మాన్ దీక్షలను స్వీకరిస్తున్న క్రమంలో, పెద్ద సంఖ్యలో భక్తులు 11రోజుల ప్రత్యేక హన్మాన్ పావు మండల దీక్షలను స్వీకరించిన భక్తులు ఉదయాత్పూర్వంనుండి పవిత్ర గోదా వరి



నదిలో మంగళ స్నానాలను ఆచరించి, పునీతులై, శ్రీలక్ష్మీ నరసింహ దేవస్థానాంతర్గత ప్రసన్నాంజనేయ ఆలయంముందు దైవదర్శనార్థం బారులుతీరి వేచి ఉన్నారు. భక్తులకు దేవస్థాన ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో, ఆస్థాన వేద పండితులు బొజ్జా రమేశ శర్మ, అర్చకులు నరసింహ మూర్తి, కళ్యాణ్ ఆధ్వర్యంలో అంజనీ తనయునికి ప్రత్యేక అభిషేకాలు, నిత్యవిధి పూజలు, అర్చనలు గావించారు. వందలాది మంది హన్మాన్ దీక్షాపరులైన భక్తులు ప్రత్యేక దైవ పూజాదులలో భాగస్వాములైనారు.

## ముగిసిన భగవద్గీతా శిక్షణ తరగతులు

- శ్రద్ధతో పని చేస్తేనే ఫలితం
- ప్రముఖ జ్యోతిష, వాస్తు శాస్త్ర పండితులు నంబి వేణుగోపాలాచార్య

**జగిత్యాల ఏప్రిల్ 03 ( ప్రజామంటలు):** శ్రద్ధతో ఏపని చేసిన పలితం ఉంటుందని జగిత్యాలకు చెందిన ప్రముఖ జ్యోతిష, వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలా చార్య కౌశిక అన్నారు. జగిత్యాల పట్టణంలోని గీతాభవన్ లో గీతాట్రస్ట్ వారి ఆధ్వర్యంలో గత 15 రోజులుగా మెట్పల్లికి చెందిన చీలమంతుల చత్రపతి గురూజీ చే ప్రారంభించబడిన 72వ భగవద్గీత పఠన శిక్షణ తరగతులు సోమవారంతో పండగ వాతావరణంలో ముగిశాయి. ప్రముఖ జ్యోతిష్య, వాస్తు, పౌరాణిక పండితులు, శ్రీ నంబి వేణుగోపాలాచార్య కౌశిక ముఖ్య అతిథిగా పాల్గొని మంగళశాసనాలను అందించారు. ఈ సందర్భంగా వేణుగోపాలా చార్య అనుగ్రహ భాషణం చేస్తూ ఓం తత్ సత్ అనే పధం సంకల్ప వాక్యమని , గ్రంథ పటనం తర్వాత ఎలాంటి దోషాలు ఉన్నా, క్షమించమని వేడుకొనేది వాక్యమని తెలిపారు. మానవాళికి తెలియని విషయాలు వేదాలలో దొరుకుతాయని, వేదంలో జ్ఞానం నిక్షిప్తమై ఉందన్నారు. శ్రద్ధ లేకుండా పనిచేస్తే ఫలితం ఉండదని, సత్సంగత్వం శ్రద్ధతో పని చేస్తే మోక్షం సిద్ధిస్తుందని శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన విషయాలను ఆయన క్షుణ్ణంగా విశదీకరించారు. భగవద్గీత పోటీలలో పాల్గొన్న మాతలు, పురుషులకు, బహుమతులు ప్రధానం చేశారు. 15



రోజుల పాటు సాగిన ఈ పఠన శిక్షణ తరగతులతో హిందూ భావం వెల్లివిరిసింది. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గీతాభవన్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, జీడిగే రాము, కోటగిరి చంద్రశేఖర్, చీల మంతుల పద్మావతమ్మ, ఛీల మంతుల శివరాం, ఎన్నాకుల ప్రభాకర్ , కోటగిరి అశోక్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మెట్పల్లి, కోరుట్ల, జగిత్యాల పట్టణాలకు చెందిన వందలాది మంది భక్తులు, సత్సంగ్ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట కాగడ దొడ్డి కొమురయ్య

**వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్**

**గొల్లపల్లి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ప్రపంచ చరిత్రలో ఏ యుద్ధానికి కారణాలు చూసినా అవి ఉవ్వెత్తున ఎగిసి పడడానికి, మలుపు తిప్పిన సంఘటనలు కొన్ని కనబడతాయి. అమెరికా విప్లవానికి బోస్టన్ టీ పార్టీ, రష్యా విప్లవానికి బ్లడీ సండే, మొదటి ప్రపంచ యుద్ధానికి ఫెర్డినాండ్ హత్య ఏ విధంగా కారణమో. తెలంగాణ సాయుధ పోరాటానికి, భూమి, భుక్తి, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం అంతే కారణమని వైస్ ఎంపీపీ ఆవుల సత్యం యాదవ్ అని అన్నారు.. గొల్లపల్లి మండల కేంద్రంలో ఎంపీడీఓ ఆఫీస్ దగ్గరలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆవుల సత్యం యాదవ్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 96 వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆవుల సత్యం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో భూ స్వామ్య పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. ఆయన జయంతిని ఏప్రిల్ 3న, వర్ధంతిని జూలై 4న అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడానికి సహకరించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మంత్రులు కె తారకరామారావు, తన్నీరు హరీశ్‌రావు, కొప్పుల ఈశ్వర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గొల్ల కురుమలు రాష్ట్ర



ప్రభుత్వానికి రుణపడి ఉంటారని వెల్లడించారు. గొల్ల కురుమలు కోరిన వెంటనే ఆత్మ గౌరవాన్ని పెంచి జీవో విడుదల చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.. ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకర్, ఏయంసి చైర్మన్ కాంపెల్లి హన్మండ్లు, వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పాలమరు మల్లేష్, సర్పంచ్ అలిశెట్టి రవీందర్, బలభక్తుల కిషన్, మరాంపెల్లి బాబు, ఎల్లాల రవీందర్ రెడ్డి, బోయపోతు గంగాధర్, బోజనపు శ్రీనివాస్, రవీందర్, నరేష్, సతీష్, సత్యం, లచ్చయ్య, విక్రమ్, శేఖర్, శ్రీనివాస్, మహేష్, సంతోష్, పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ జయంతి సందర్భంగా జగిత్యాలలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ. పాల్గొన్న రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, దుమాల గంగారాం



## ది ఫర్టైల్ బ్రేన్స్ ఆంగ్ల సాహితీ సంస్థ అంతర్జాతీయ జూమ్ సమావేశం

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ది ఫర్టైల్ బ్రేన్స్ ఆంగ్ల సాహితీ సంస్థ ఓపెన్ థీమ్ పై అంతర్జాతీయ స్థాయిలో జూమ్ సమావేశం ప్రసన్నకుమార్ కెకె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ నలుమూలల నుండి కెనడా, యుకె, యుఎస్ఏ, పాకిస్తాన్, బ్రెజిల్, ఫిలిఫ్ఫీన్స్, సింగ పూర్, ఇజ్రా యిల్, గ్రీక్, బంగ్లా దేశ్, ఇండియా దేశాల నుండి దాదాపు ముప్పై మంది కవులు, రచయితలు పాల్గొని తమ కవితలను ఆలపించారని, తెలంగాణ రాష్ట్రం నుండి చాలా చురుకుగా పాల్గొంటున్న ది ఫర్టైల్ బ్రేన్స్ కో-కన్వీనర్ రేణుకుంట్ల మురళి తెలిపారు. ఈ సమావేశంలో రిచర్డ్ స్పైసాక్, ఆంజీలా లాన్స్ బ్యూరీ, సీమ అచిర, స్వేత, నైమ చంచౌన్, సుషాంత్ తాప, నీలం సక్సేనా, సిల్వియా యంగ్, డాక్టర్ గంగ లక్ష్మి పట్నాయక్, రే విటాకర్, మీనా చౌవాన్, డాక్టర్ రూపాలి సర్కార్ గౌర్, మనిటిట హచిన్ సన్, ఐజక్ కోహెన్, టాంజా అజ్ టిక్, జిల్ సెర్మన్ కిమిల్ మన్, వెరొనిక రోమ పింగాల్, అలెగ్జేంద్ర పేసరపోలో, శ్రీధరన్ పరకోడె,ఫ్రంచీస కిర్ పాట్రిక్, లెఫ్టినెంట్ కల్నల్ గోపాల్ పుర్ధాని, మిలి దాస్, గుస్టవ్ సలాస్, డాక్టర్ సుడిప మిశ్రా, డాక్టర్ గార్గి షా, జయశ్రీ రే, ప్రభాశాస్త్రి జ్యోసుల, మంజుల అస్థణ, మేరియ ఎలివిరా తదితరులు పాల్గొన్నారు.





జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన చిట్టీ సతీష్ కుమార్ కు మాజీ సిఎం, ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 52,000 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వంగ నాగరాజు.

## పుస్తక పరిచయ సమావేశం

**సిద్దిపేట ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** వర్ధమాన యువకవి సిద్దిపేటకు చెందిన యాడవరం చంద్రకాంత్ గౌడ్ రాసిన తొలి పుస్తకం"చంద్రుడు చెప్పిన కథలు" (బాలల కథల సంపుటి) పుస్తక పరిచయ సమావేశం తేదీ 4. 4 .2023 మంగళవారం మధ్యాహ్నం 2.30 నిమిషాలకు ప్రతిభ డిగ్రీ కళాశాల మెదక్ రోడ్, సిద్దిపేట యందు జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య గుమ్మన్నగారి బాల శ్రీనివాసమూర్తి తెలుగు ప్రొఫెసర్ తెలంగాణ విశ్వవిద్యాలయ, విశిష్ట అతిధులుగా ఆచార్య మర్పడగ చెన్న కృష్ణారెడ్డి , విశ్రాంత ఆచార్యులు ఉస్మానియా విశ్వవిద్యాలయం, సత్తు యాదవరెడ్డి మండల విద్యాధికారి సిద్దిపేట అర్బన్, ప్రత్యేక అహ్వానితులుగా డాక్టర్ వాసవరవేణి పరుశురాములు బాల సాహితీ వేత్త, శ్రీ దాతారు సూర్య ప్రకాష్ గారు , బైతి దుర్గయ్య, సుగుణ సాహితి సమితి సిద్దిపేట జిల్లా కన్వీనర్, మరియు వేల్పుల రాజు పుస్తక సమీక్షకులు హాజరవుతున్నారు. సాహిత్య అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు. సాహిత్య అభిమానులకు ఇదే మా ఆహ్వానం.




## 10వ తరగతి పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** పట్టణంలోని సెంట్ మేరీస్, ఏకశిల పాఠశాలలో 10వ తరగతి పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సిహెచ్. శివ లింగయ్య. విద్యార్థులకు పరిక్షా కేంద్రాలలోఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సెయింట్ పాల్స్ , నెహ్రూ పార్క్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్టేషన్ రోడ్డు లోని పాఠశాల జనగామలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా సెంటర్ల లో అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయనతోపాటు డీఈఓ కె.రాము, చీఫ్ సూపర్డెంట్లు తదితరులు ఉన్నారు.



## ఆచార్య పసుల హరీష్ దైవజ్ఞ, కోరుట్లకు ఉగాది మహానంది జాతీయ పురస్కారం

**హైదరాబాద్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** కోరుట్ల వాస్తవ్యులు ప్రముఖ వాస్తు-జ్యోతిష్య పండితులు - శ్రీ రమణానంద యోగపీఠమ్-సిద్ధాశ్రమం ఉత్తరపీఠాధిపతి శ్రీ ఆచార్య పసుల హరీష్ దైవజ్ఞ వారికి అరుదైన గౌరవ పురస్కారం లభించింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి జాతీయ స్థాయిలో ఉగాది మహానంది అవార్డులను ప్రకటించింది. వాస్తు-జ్యోతిష్య విభాగంలో నూతన భావత్రయ పద్ధతిలో ఖచ్చితమైన జాతక ఫలిత విశ్లేషణ కు గాను ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ పురస్కారం -2023ను అందుకున్నారు.





శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన కరపత్రాన్ని ఆవిష్కరించిన బిజెపి నాయకురాలు డా. బోగ శ్రావణి ప్రవీణ్

# అవినీతి ముద్ర.. మోడీ రాజకీయం!

విపక్షపార్టీల నేతలపై అవినీతి ముసుగు వేయడం ద్వారా మోడీ..తానొక్కడినే రాజకీయాల్లో సచ్ఛీలత గల నాయకుడిగా వెలుగొందాలని వ్యూహం పన్నుతున్నారు. గాంధీకి అసలుసిసలు వారసుడిగా దేశంలో నిలవాలని అనుకుంటున్నారు. దేశంలో ఇప్పటివరకు బిజెపియేతర పార్టీల నాయకులు ఏదో ఒక కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూనే ఉన్నారు. దేశంలో పార్లమెంట్‌కు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్న నేర చరితుల సంఖ్య పెరుగుతూనే ఉంది. డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న వారు మాత్రమే ఎన్నికవుతున్నారు. వారు విదిల్చే డబ్బులకు అమ్ముడు పోతున్న ప్రజలు అవినీతిని పెద్దగా పట్టించుకోకుండా ఓటేస్తున్నారు. అవినీతి నేతల నేరాలను ప్రజలు పట్టించుకోవడం ఏనాడో మానివేశారని అర్థమవుతోంది.గతంలో జైన్ హవాలా కేసులో తన పేరు వచ్చినందుకు బిజెపీ అగ్రనేత లాల్ కృష్ణ అద్వానీ తనను న్యాయస్థానం నిర్దోషిగా ప్రకటించనంతవరకు ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించారు. ఒకప్పుడు అలాంటి నేతలు నేతృత్వం వహించిన బీజేపీకి ఇప్పుడు మోదీ హయాంలో ప్రతిపక్షాల అవినీతి మాత్రమే కంటబడడం ఆశ్చర్యం కలుగక మానదు. రాజకీయ అవినీతిపై యుద్ధం ప్రారంభించి..రెండు రాష్ట్రాల్లో అధికారం చేజిక్కిం చుకున్న ఆమ్ ఆద్మీ పార్టీని..దాని అధినేత కేజ్రీవాల్‌ను కూడా అవినీతి కేసుల్లో ఇరికిస్తు న్నారు. నిజానికి రాజకీయ అవినీతి లేదని చెప్పడం లేదు. అలాగే రాజకీయ అవినీతిని కూకటివేళ్లతో పెకిలించాల్సిందే. దీనికి కారకులైన రాజకీయ నేతలను దునుమాడాల్సిందే. అయితే అది అన్ని పార్టీలకు వర్తించాలి. అవినీతిపరులు ఏ పార్టీలో ఉన్నా వారిని తుదముట్టించాల్సిందే. ఈ చీడను వదిలించి దేశాన్ని రక్షించాల్సిందే. అంబేద్కర్ మహాశయుడు ఎంతో దూరదృష్టితో మనకు ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అందించినా ఇంకా దేశంలో అవినీతి, కులరక్కసి కరాళనృత్యం చేస్తూనే ఉంది. అవినీతి వ్యతిరేక ప్రచారం చేస్తున్న బిజెపి తమ పార్టీ నేతలను కూడా ఏరిపారేస్తే..మోదీ ఇమేజ్ పెరిగేది. రాజకీయ అవినీతికి బిజెపి ఇతర పార్టీల నేతలతో పోలిస్తే తక్కువేమీ కాదు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అవినీతి అంతకుమించి అన్నట్లుగా ఉంది. కానీ మొత్తం అన్ని రాష్ట్రాలను కబళించే ప్రయత్నంలో బిజెపియేతర రాష్ట్రాల్లో ఉన్న నేతలపై అవినీతి ముద్ర వేసి వారిని అవినీతిపరులుగా ముద్ర వేసే బృహత్తర వ్యూహం ప్రస్తుతం దేశంలో ఊపందు కుంది. ఢిల్లీమద్యం కుంభకోణంలో ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను జైలుపాలు చేయడం, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ విచారణకు పిలిపించడం, దేశంలోని ప్రతిపక్ష నేతలు అందరినీ ఏదో ఒక కేసులో ఇరికించడం



ద్వారా భారతీయ జనతా పార్టీ ప్రజలకు పంపిస్తున్న సందేశమేమిటన్నదే చర్చ. దీని వెనక ఉన్న వ్యూహం ఏమిటన్నది చర్చించాల్సి ఉంది.

ప్రతిపక్ష నేతలందరూ అవినీతిలో మునిగి పోయారని, భారతీయ జనతా పార్టీ ఒక్కటే అవినీతి అంటని స్వచ్ఛమైన కమలమని ప్రజల్లో భావవ్యాప్తిని మోడీ కోరుకుంటున్నారు. వచ్చే ఎన్నికలు అవినీతి ప్రాతిపదికపై జరిగితే తమకు రాజకీయ ప్రయోజనాలు లభిస్తాయని కూడా ఆ పార్టీ భావిస్తున్నట్లు కనపడుతోంది. అందుకే ఆప్, బిఆర్ఎస్, వైసిపి, తృణమూల్, జెడిఎస్, లాలూ, నితీశ్ , తేజస్వీ ఇలా అందరినీ ఆటపట్టించే ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. అది సాధ్యమా లేదా అన్న అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎవరు ఎంత అవినీతికి పాల్పడ్డారన్నది అంతిమంగా న్యాయస్థానాలు నిగ్గు తేలుస్తాయి. ఇకపోతే అవినీతి కాకుంటే..మరో కారణంతో కూడా వారిని రాజకీయాలకు దూరం చేసే వ్యూహాలు సాగుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ..లాంటి వారిని ఇందుకు బలి చేశారు. దేశంలో న్యాయస్థానాల్లో విచారణ నత్తనడకగా సాగుతున్న తీరుతో ఒక నాయకుడి అవినీతి తేల్చడానికి ఏళ్ల తరబడి సమయం పడుతోంది. న్యాయస్థానాల్లో కేసులు త్వరగా తెమలడం లేదు.

మోదీ హయాంలో సోదాలు, దాడులు, విచారణల పేరుతో కేంద్ర ఏజెన్సీలు చేస్తున్న హడావిడితో విపక్ష పార్టీలకు మాత్రం నిద్ర పట్టడం లేదు. ఈ క్రమంలో వారిని అవినీతిపరులుగా ప్రాచరం చేసుకుంటూ పోతున్నారు. పీవీ నరసింహారావు హయాంలో కేంద్ర మంత్రి కల్పనాథ్ రాయ్ తన మంత్రిత్వ శాఖకు చెందిన అతిథి గృహాల్లో ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారన్న ఆరోపణపై జైలు పాలైనప్పటికీ ఆయన ఎన్నికల్లో గెలుస్తూనే పోయారు. 2జీ కేసులో డిఎంకె నేత కనిమొళి జైలుకు వెళ్లి వచ్చినా గత ఎన్నికల్లో ప్రజలు ఆమెను దాదాపు 60 శాతం ఓట్లతో గెలిపించారు. మూడవది, ప్రజల మద్దతుతో తాము బలం పెంచుకుని రాజకీయంగా ప్రత్యర్థులను ఓడించడం సాధ్యం కానంతవరకూ వ్యక్తులపై అవినీతి ఆరోపణల బూచితో ప్రభుత్వాలను మార్చడం అంత సులభం కాదు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో గద్దె దించేందుకు బీజేపీ రెండుసార్లు ప్రయత్నించినప్పటికీ ఆ పార్టీ విజయవంతం కాలేదు. ఇటీవల జరిగిన ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఆప్‌ను బీజేపీ దెబ్బతీయలేకపోయింది.

ఉదాహరణకు ఉభయ తెలుగు రాష్ట్రాలను తీసుకుంటే..ఇక్కడ ఎన్నికల్లో పాగా వేయాలన్న లక్ష్యంతో అవినీతి కేసులను పురమా యిస్తున్నారు. ప్రత్యేకించి తెలంగాణలో బిజెపి చేసిన మేలు ఏదీ లేదు. కానీ కెసిఆర్ అవినీతిని, కుటుంబ పాలనను బూచిగా చూపి అధికారంలోకి రావాలని చూస్తోంది. పక్కనున్న కర్నాటకలో ఏం జరుగుతుందో చూస్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరుతో డాంబికాలు తప్ప ఏమీ లాభం లేకుండా పోతోంది. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ అభివృద్ధి అన్నది రోల్‌మాడల్‌గా నిలిచింది. ఇక్కడ 9 ఏళ్లలో గణనీయ మైన ప్రగతి కళ్లకు కనిపిస్తుంది. ఇకపోతే అవినీతికి సంబంధించి కేసుల సంఖ్య పెరిగినప్పటికీ శిక్ష పడిన వారి సంఖ్య తక్కువే. ఎవరికి శిక్ష పడిందో, ఎవరికి పడలేదో ప్రజలు గుర్తుంచుకునే పరిస్థితిలో లేరు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే ఈడీ, సిబిఐ నివేదికలు, విచారణలకు ఎంత పబ్లిసిటీ లభించినప్పటికీ వాటి వల్ల రాజకీయ ప్రయోజనాలు లభించకపోతే మోదీ వ్యూహం బూమరాంగ్ కాగలదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సముద్రం - నూనె బుడగ

సముద్రం అలలతో ఎగిసి పడుతోంది. తనలో అన్నిరకాల జీవులు జీవిస్తున్నాయి. ముత్యాలు, రత్నాలు, పగడాలు అన్ని తన కడుపులో నుంచే ఉద్భవిస్తాయి. దేన్నైనా తనలో కలిపివేసుకుంటుంది. ఎంత పెద్ద వస్తువైనా సముద్రంలో మునిగి పోవాల్సిందే. ఆకాశాన్నంటే శిఖరమైనా సముద్రంలో



నిలబడితే ఆనవాలు లేకుండా పోతుంది. లావా వెదజల్లే అగ్ని పర్వతమైన సముద్రం దగ్గర కొస్తే నోరు మూసుకుని కుర్చోవాల్సిందే. ఎంత పొడుగున్న చేట్టైన సముద్ర లోతులో ఉక్కిరి బిక్కిరవ్వాల్సిందే.

ఇవన్నీ చూసుకొని సముద్రానికి గర్వం పెరిగి పోయింది. ఈ విశాల విశ్వంలో నాలో మునిగి పోనిది ఏది లేదు అని అనుకుంటుంది. ఒకరోజు భూమితో మాట్లాడుతున్నపుడు తన గొప్పదనాన్ని చూపించింది. 'నువ్వో చిన్న మట్టి బెడ్డవి. నీకూ చుట్టూతా నేనే ఆవరించి ఉన్నాను. అనంత విశ్వంలో మూడు వంతులు నేనుంటే కేవలం ఒక్క వంతు మాత్రమే నువ్వున్నావు అంటూ చులకన చేరి మాట్లాడింది.

భూమాత కు సహనం ఎక్కువ కదా! నవ్వి ఊరుకుంది భూమి నువ్వు చూసి సముద్రానికి అహం దెబ్బ తిన్నది. ఏమిటి భూమి, నా గొప్పదనాన్ని చూసి భూమి భయపడకుండా నవ్వుతుంది.

" ఏంటి నవ్వుతున్నావు, నా గొప్పదనం చూస్తావా?" అంటూ కొద్దిగా ముందుకు వచ్చి చూపించింది చూశావా! నేను వచ్చేశానంటే నువ్వు మునిగి పోయినట్లే నేను అనుకున్నానంటే నిన్నూ ఒక్క క్షణంలో ముంచేస్తాను నేను దేన్నైనా మునిగేలా చేయగలను అంటూ కాలుదువ్వి మీది మీది కొచ్చింది.

అయినా భూమి ఏ మాత్రం తొణకలేదు బెణక లేదు. చిరునవ్వు చెదర నూలేదు. " సముద్రమా! దేన్నైనా మునిగేలా చేస్తాను అంటున్నావు గదా! నన్ను కూడా క్షణంలో ముంచేస్తానన్నాను గదా! నన్ను తర్వాత ముంచేద్దువు గానీ. నేనోకర్ని పంపిస్తా ముందు వాళ్ళని ముంచేసేయ్ చూద్దాం అన్నది భూమి.

సముద్రం పెద్దగ పగలబడి నవ్వింది. నాకే పరిక్ష పెడుతున్నావా? నాతోనే పరాచికాలా? ఎవర్ని పంపిస్తావో పంపించు నా ముందు ఎవరైనా తల వంచాల్సిందే. నేనెలా ముంచేస్తావో చూడు" అన్నది సముద్రం.

భూమి" పంపిస్తాను ఎలా ముంచేస్తావో చూస్తాను " అంటూ ఒక నూనె బిందువును సముద్రంలోకి పంపింది. ఆ నూనె బుడగ సముద్రం మీద తేలుతూ వెళుతోంది.

సముద్రం బుడగను చూసి విరగబడి నవ్వి ఏదో కొండనో కొననో పంపిస్తావనుకుంటే ఇంత చిన్న నూనె బిందువును పంపుతావా ఇప్పుడే ముంచేస్తానంటూ సముద్రం అలల్ని పెంచిది కానీ నూనె బిందువు మునగలేదు.

ఇంకా పెద్ద అలల్ని తెచ్చింది. ఇంకా పెద్ద పెద్ద అలల్ని తెచ్చింది. కానీ నూనె బిందువు మునిగి పోలేదు. సముద్రానికి పంతం ఎక్కువై నీళ్ళను ఎత్తున లేపి బిందువు మీద పోసినా అది మునగట్లేదు. ఎంత సేపు ప్రయత్నించినా నూనె బిందువు తేలుతూనే ఉన్నది. సముద్రం నూనె బిందువును కిందికి తోస్తూనే ఉంది. చివరికి సముద్రం అలసిపోయింది. కానీ నూనె బుడగ మునగలేదు. నీళ్ళపై తేలుతూనే ఉంది.

నీతీ: ఎంత బలవంతుడైనా అన్ని పనులూ చేయలేరు.

– డా.. కందేపి రాణీప్రసాద్. సిరిసిల్ల

# నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ

## ఏప్రిల్ 3... ఛత్రపతి శివాజీ వర్ధంతి

ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యుడైన వారిలో నిత్యస్మరణీయుడు ఛత్రపతి శివాజీ. అందుకే శివాజీ 'స్వరూపాన్నే ధ్యానించండి, ఆయన ప్రతాపాన్నే అనుష్ఠించండి' అని సమర్థ రామదాసు వంటి మహనీ యులు మన జాతికి ప్రబోధించారు. హిందూ ధ్వజాన్ని మళ్ళీ ఉత్తుంగ శిఖరాలపై ఎగురవేసి, హిందూత్వంలో అమృతాన్ని నింపి ప్రాణప్రతిష్ఠ చేసిన మహనీయుడు శివాజీ. స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మధ్య యుగంలో హిందూ మతధర్మాన్ని పరిరక్షించిన మహోన్నత వీరుడు శివాజీ. మహారాష్ట్ర ప్రాంతంలో యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం 1307 మార్చి 24తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనం కాగా, ఆ తర్వాత 350 ఏళ్ల వరకూ మరో హిందూ సామ్రాజ్యమే లేకుండా పోయింది.

1630, ఫిబ్రవరి 19వ తేదీన భావి హైందవ సామ్రాజ్య నిర్మాత యైన శివాజీ జన్మించాడు. దేశభక్తిని ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీ తన తల్లి జిజియాబాయి పెంపకంలో అనేక విషయాలు నేర్చుకున్నాడు. 'రామ రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యం



నిర్మాణం చేయాలనే కోరిక' శివాజీలో బాల్యంలోనే స్థిర పడింది. తల్లి సంరక్షణ, దాదాజీ ఖాండ్‌దేవ్ శిక్షణతో శివాజీ వీరుడిగా అవతరించారు. భారత రామాయణాల విశిష్టత, హిందూ మతం గొప్పదనం తల్లిద్వారా నేర్చుకున్నాడు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం కూడా ఆమె ద్వారా పెంపొందించుకున్నాడు. తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనతి కాలంలో యుద్ధ తంత్రంలో నిష్ణాతు దయ్యాడు. సకల విద్యా పారంగతుడైన శివాజీ, మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహారచన చేశాడు.

శివాజీ జాగీరులో రాంఝా గ్రామ పటేలు ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేలును బంధించి, కాళ్ళు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రు డైనాడు. అప్పట్లో కాశ్మీరం నుండి కావేరీ వరకు మధ్యనున్న చాందా, గోండువనం వదిలి మిగిలిన దేశమంతా తురుష్కుల అధీనంలో ఉండేది.

దేవగిరి, విజయనగరం రాజ్యాలు అస్తమించాక, శివాజీ తన మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం దేవాలయం, కొండగుహ, కీకారణ్యం ఇసుకతిన్నెలు వంటి అనేక ప్రాంతాల్లో చర్చోపచర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన 'కాన' లోయలోని 'తోరణ' దుర్గాన్ని జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న 'మురుంబదేవ' గిరిపై కొత్త కోటను నిర్మించి, "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత 'కువారి' కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కుపచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత కొండణా కోటను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. శివరళ, సుభాను మంగళి దుర్గాలను వశపరు కున్నాడు. 1648 జూలై 25న వజీరు ముస్తాఫా, బాజీ ఘోర్పడేలు సైన్యంతో శివాజీ తండ్రి అయిన శహాజీని బంధించారు. శత్రువును శరణు వేడడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే శివాజీ ప్రశ్నలకు... తల్లి జిజియా బాయి– తన మాంగల్యం కన్నా దేశభక్తి గొప్పదని చెప్పింది.

పురంధర కోటలో ఉన్న శివాజీ సైన్యానికి, ఫతేఖాన్ సైన్యానికి భీకర యుద్ధం జరగగా శివాజీకే విజయం దక్కింది. 1648 ఆగస్టు 8న ఫతేఖాన్ ఓటమి పాలయ్యాడు. పురంధర దుర్గంలో ఫతేఖాన్, బెంగుళూరులో ఫరాదఖాన్ ఓటముల పాలు కాగా, బీజాపూర్ లో శివాజీ తండ్రి శహాజీ 1649 మే 16న బంధ విముక్తు డైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహరాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా శివాజీ వారిని బంధించి, ఉచిత పదవులు కట్టబెట్టి నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానదీ సమీపంలో టావళి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేకపోగా దత్తపుత్రుడైన యశ్వంతరావుకు పదవినిచ్చాడు. తన అధికారానికి ఇష్టపడని కారణాన 1656లో యుద్ధంలో యశ్వంతరావును ఓడించి శివాజీ స్వరాజ్యంలో కలుపుకున్నాడు. దీనిలో అంతర్భాగ కొండ ప్రాంతమైన 'రాయరి' కోటనే కొన్నే ళ్ళకు శివాజీ రాజధానిగా రాయగఢ్ దుర్గం ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదారైన ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న స్వరాజ్యంలో కలుపు కున్నాడు.

శివాజీ బీజాపూర్ ప్రాంతం నుండి కోండ్వానా కొంకణ, దండరాజపురి, భీవండి కళ్యాణి, మాహు తదితర కోటలను పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని జయించాడు. కటావ్, మయణి, అష్టి, ఖరాహద్, సుపే, కొల్హాపూర్, పనాళీ గడ్, యెగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కారతలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావసింహ, జస్వంత సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్ , సూరత్, జున్నర్ నగ రాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ తన జైత్రయాత్ర ఫలితంగా 1674 జూన్ 6న సింహాసనాన్ని అధిష్టించాడు. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెం డర్ శివాజీ మహారాజుకు ప్రణమిల్లి భారీగా కానుకలు సమర్పించాడు. తన రాజ్యానికి అష్టప్రధానుల పారశీక నామాలను మార్చి సంస్కృత పేర్లను శివాజీ పెట్టాడు. ప్రభుత్వ పాలన సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశం తయారు చేయించాడు. యుద్ధ తంత్రాలలో మాత్రమే కాకుండా పరిపాలనా విధానంలో కూడా శివాజీ భారతదేశ రాజులలో అగ్రగణ్యుడు. మంత్రిమండలి, విదేశాంగ విధానం, పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థ ఏర్పాటు చేశాడు. ప్రజలకోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, వ్యక్తిగత విలాసాలకు కాకుండా ప్రజాక్షేమం కోసమే పాటుపడ్డాడు. సుదీర్ఘంగా యుద్ధాలు చేసినా ఎన్నడూ పవిత్ర స్థలాలను ధ్వంసం చేయలేదు. ఓడిపోయిన శత్రురాజ్యంలో నిస్సహాయులు, మహిళలు, పసివారికి సహాయం చేశాడు. తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా గౌరవించాడు. కేవలం ఆలయాలే కాదు, మసీదులను సైతం కట్టించాడు. శివాజీ సైన్యంలో మూడు వంతులు ముస్లిములే. వారిని కూడా ఉన్నత పదవుల్లో నియమించాడు. ముప్పై సంవత్సరాలు శివాజీ, ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ హిందువులలో నూతనోత్తేజం నింపాయి. యాభై ఏళ్ళ సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా దేహం పూర్తిగా అలసిపోగా ఆరోగ్యం క్షీణించడంతో, 1680 ఏప్రిల్ 3న శివాజీ తుది శ్వాస విడిచాడు. భారతీయుల ఆదర్శ పురుషునిగా నిలిచాడు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# కర్నాకటలో కాంగ్రెస్ ఎదురుదాడి

కర్ణాటకలో రేపటి మేలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో అక్కడ మరోమారు అధికారం లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. ప్రతిపక్షాల అవినీతిపై దృష్టి సారిస్తే కర్ణాటకలో బీజేపీ భారీ అవినీతిపై అక్కడి ప్రజల దృష్టి మళ్లుతుందా అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సి ఉంది. కర్నాటక బిజెపి నేతల అవినీతిపై సిద్దరమాయ్య, డికె శివకుమార్‌లు నిరంతరంగా ప్రశ్నిస్తున్నా సమాధానం రావడం లేదు. కర్నాటకలో నేతల అవినీతి ఇప్పుడు ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా ప్రచారం కానుంది. మంత్రులు, ఎమ్మెల్యేల అవినీతిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యా



తీసుకోలేదు. ఈ విషయంలో కాంగ్రెస్ బిజెపిని తూర్పారబట్టేందుకు సిద్ధం అవుతోంది. వీటి నుంచి సమాధానం చెప్పుకోవడం బిజెపికి అంత సులువు కాకపోవచ్చు. ఇటీవల కర్ణాటకలో మాదల్ విరూపాక్షప్ప అనే బీజేపీ ఎమ్మెల్యే కుమారుడిని లోకాయుక్త అరెస్టు చేసింది. తన తండ్రి తరఫున రూ. 40 లక్షలు లంచం తీసుకుంటుండగా అతడిని అరెస్టు చేశారు. తర్వాత జరిగిన దాడుల్లో తండ్రీ కొడుకుల వద్ద రూ.8 కోట్లకు పైగా నగదు దొరికింది. ఈ కేసులో ప్రథమ నిందితుడైన విరూపాక్షప్ప అయిదు రోజుల పాటు పోలీసు అరెస్టును తప్పించుకుని తిరిగి అ తర్వాత హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్‌తో ఊరట పొందారు. తానెక్కడికీ పారిపోలేదని, ఇంట్లోనే ఉన్నానని విరూపాక్షప్ప చెప్పారు. అయితే కాని పోలీసులు ఇంటికి వెళ్లి ఎందుకు అరెస్టుచేయలేదన్న ప్రశ్నకు మాత్రం జవాబు లేదు. ఈయన ముందస్తు బెయిల్‌ను వ్యతిరేకిస్తూ లోకాయుక్త దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు ఉన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఇన్ని జరుగుతున్నా, దేశానికి నీతి పాఠాలు చెప్పే బీజేపీ ఇంతవరకూ ఈ ఎమ్మెల్యేను కనీసం పార్టీ నుంచి సస్పెండ్ కూడా చేయలేదు! యడ్యూరప్ప కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయన, ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారు. యడ్యూరప్ప ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొనేందుకు 2021లో మధ్యలోనే ముఖ్యమంత్రిని మార్చి బసవరాజ్ బొమ్మైకి పట్టం కట్టారు. ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల కాలంలో వేల కోట్ల అవినీతి జరిగినప్పటికీ కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు కాని ఎవరినీ శిక్షించిన దాఖలాలు లేవు. సుప్రీంకోర్టుకు అమికస్ క్యూరీ సమర్పించిన నివేదిక ప్రకారం యడ్యూరప్పపై 18 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అందులో 14 కేసులు యావజ్జీవ శిక్ష, 4 పదేళ్ల జైలు శిక్ష విధించదగ్గవి. కాని కేంద్ర ఏజెన్సీలు ఏనాడూ వీటిని పట్టించుకున్న పాపాన పోలేదు. ముఖ్యమంత్రి బొమ్మై పాలనలో ప్రభుత్వ కాంట్రాక్టులు పొందాలంటే 40 శాతం ముడుపులు చెల్లించాల్సిందేనని కర్ణాటక రాష్ట్ర కాంట్రాక్టర్ల అసోసియేషనే ప్రధానమంత్రి నరేంద్రమోదీకి లేఖ రాసి చాలా కాలమైంది. అధికారులు పెద్ద ఎత్తున లంచాలు అడుగుతున్నారంటూ కర్ణాటకలో 13వేల పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు అసోసియేషన్లు కూడా మోదీకి లేఖ రాశాయి. ఆఖరుకు మత పీఠాలకు కూడా 30 శాతం లంచాలు తీసుకుని మరీ నిధులు విడుదల చేస్తున్నారని ప్రముఖ లింగాయత్ మఠాధిపతి దింగలేశ్వర్ స్వామీజీ అధికారికంగా ప్రకటించారు. తాను చేసిన సివిల్ పనులకు నిధులు విడుదల చేయాలంటే 40 శాతం ముడుపులు చెల్లించాల్సిందేనని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి కేఎస్ ఈశ్వరప్ప డిమాండ్ చేశారని నోట్ రాసి మరీ కాంట్రాక్టరైన ఒక బిజెపి కార్యకర్త ఆత్మహత్య చేసుకున్నారు. ఉపాధ్యాయులు, ఎస్‌ఐల నియామకంలో కూడా భారీ కుంభకోణం బహిర్గతమవడంతో అనేకమందిని అరెస్టు చేశారు కాని ఈ కుంభకోణం వెనుక ఉన్న పెద్ద తలకాయల జోలికి పోలీసులు పోలేదు. వీటన్నిటిపై బీజేపీ ప్రభుత్వం న్యాయవిచారణకు ఆదేశించలేదు. మోదీ కేంద్ర ఏజెన్సీలను రంగంలోకి దించలేదు. కర్ణాటకలో మిగతా అనేక రాష్ట్రాల మాదిరే డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. మరి అవినీతిపై పోరాడుతున్నట్లు చెప్పుకుంటున్న మోదీ ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని అవినీతిని మాత్రం అరికట్టలేకపోయారు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ తాజా నివేదిక ప్రకారం ప్రపంచంలోని 180 దేశాల్లో అవినీతి విషయంలో భారత్‌ది 78వ స్థానం కాగా, కర్ణాటకలో ముడుపులు చెల్లించి తమ పనులు చేయించుకున్న వారు నూటికి 63 శాతం మంది ఉంటారని తేలింది. ఉత్తరప్రదేశ్‌లో అయితే వీరి సంఖ్య 78 శాతం. కర్ణాటకలో డబ్బులు చెల్లించకుండా పనులు పూర్తి చేసుకోగలిగేది నూటికి ఏడుగురు మాత్రమే కాగా ఉత్తరప్రదేశ్‌లో నూటికి 11 మందికి మాత్రమే అలా పనులు జరుగుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో ప్రజలకు ఆహార ధాన్యాల రేషన్ విషయంలో కూడా భారీ అవినీతి జరుగుతోందని ఆ రాష్ట్ర స్వంత అకౌంటెంట్ జనరల్ నివేదికే తేల్చింది. ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి గురించి వేరుగా చెప్పాల్సిన పనిలేదు. అందువల్ల కేవలం అవినీతి ఆధారంగా దేశంలో ప్రతిపక్షాలపై బీజేపీ విమర్శలుచేయడం తగదు.

# శరణాగతితో కష్టాల కడలిని ఈదాలి !(ఆధ్యాత్మిక చింతన)

భగవంతుడా నాకే ఎందుకీ కష్టాలు..అని నిత్యం ప్రతి ఒక్కరూ మదన పడుతుంటారు. కానీ కష్టలకు కారణాలు మాత్రం తెలుసుకునే ప్రయత్నం



చేయరు. భగవంతుడిని ఆశ్రయించడానికి పెద్ద కొండలు ఎత్తాల్సిన అవసరం లేదు.. యోగాలు యాగాలు చేయాల్సిన అవసరం లేదు.. మనం ఒక్కసారి మనస్సులో భగవంతుడు నాకు అనుకూలుడు అని అనుకుంటే చాలు. భగవంతుడు తప్ప మరొకడు ఉద్ధరించేవాడు లేడు అని ముందు గ్రహించాలి. భగవంతుడికి శరణాగతి చేస్తున్నా అని నోరు తెరిచి చెప్పాలి. భగవంతునికి ఆమాత్రం తెలియదా అని అనుకుటాం. కానీ ఆ భగవంతుడు మనకు మనస్సును ఇచ్చాడు, మాట్లాడే శక్తి ఇచ్చాడు. వాటిని మనం ఆయన కోసం వాడాలి, భగవంతుడా నేను నిన్ను ఆశ్రయిస్తున్నాను అని చెప్పాలి. 'రాఘవం శరణం గతః' అని ఆ మాట విభీషణుడు అన్నాడు. రాముడి ముందర, సుగ్రీవాదుల ముందర వ్యక్తం చేసాడు. నేను రావణుడు తరువాత పుట్టిన నీచుడిని అని చెప్పాడు. రామచంద్రుడు తన హృదయానికి హృదయంగా స్వీకరించాడు. సముద్రుడికి శరణాగతి చేయాలో వద్దో ఆలోచించలేదు. శరణాగతి చేసాడు, అట్లా మూడు రోజులు వేచి చూసాడు. సముద్రం స్పందించలేదు, వెంటనే లక్ష్మణుడితో ఇలాంటి వానికి తల వంచడం తప్పు, ఇలాంటి సముద్రం అనేది ఒకటి ఉంటుంది అనేదే లేకుండా చేస్తా అని అస్త్రాలని తీసాడు. వెంటనే సముద్రుడు వచ్చాడు. మర్యాదలు పెట్టినవాడిని నివ్వూ, నీవు నాకు శరణాగతి చేయడం ఏమిటి అని సముద్రుడు చెప్పాడు. కావాలంటే నాలో ఉన్న లొసుగులు చెబుతా అని మీలో నలుడు చేతితో దేన్ని తాకి సముద్రంలో వేసినా తేలుతుంది, కనుక ఆ నలుడితో సేతువును నిర్మించుకోండి అని సలహా ఇచ్చాడు. అప్పుడు కొండలు, చెట్లు, రాళ్లు అన్నింటిని నలుడు స్పృశించి వేస్తే సేతువు తయారు అయ్యింది. మనది రాముడిని విశ్వసించిన జాతి కనక, నీదైన లోకానికి క్షేమం కలిగేట్టు చేసుకో అని విన్నపించుకుందాం. అప్పుడు తప్పకుండా భగవంతుడు మనలను ఆదరిస్తాడు. కష్టాల కడలి నుంచి గట్టెక్కిస్తాడు.



## లోక కళ్యాణార్ధం ఘనంగా శారద చంద్రమౌళీశ్వర కళ్యాణ వేడుకలు

**హైదరాబాద్ ఏప్రిల్ 3 (ప్రజామంటలు):** మహాభాగ్యనగర నగర బ్రాహ్మణ సేవాసమితి మరియు శ్రీ శారదా చంద్రమౌళీశ్వర రుద్ర సేవా పరిశద్ సంయుక్తంగా లోక కళ్యాణార్ధం శ్రీ శోభకృత్ నామ సంవత్సర చైత్ర మాస సమావేశం సమితి సబ్యులు బ్రహ్మ శ్రీ ఘణపురం శ్యామ్ సుందర శర్మ నివాసం రాంపల్లిలో అంగరంగ వైభవంగా జరిగింది. సమావేశంలో భాగంగా గణపతి పూజ, పుణ్యాఃవాచనము,శ్రీ శారదా చంద్రమౌళీశ్వర స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, శారదా చంద్రమౌళీశ్వర కళ్యాణము మరియు సుహాసినులచే లలితా సహస్రనామ కుంకుమార్చనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సమితి అద్యక్షులు బ్రహ్మ శ్రీ దోర్భల కృష్ణ మూర్తి శర్మ, ప్రధాన కార్యదర్శి బ్రహ్మ శ్రీ ఘణపురం రాంప్రసాద శర్మ మరియు ముఖ్య అతిధిగా యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయ మాజీ ప్రధా నార్చకులు జీడికంటి సుదర్శనాచార్యులు విచ్చేసి సమితి సభ్యులకు వేదాశీర్వచనము మరియు మంగళాశాసనములు అందించారు. సమితి కార్యవర్గ సభ్యులు మరియు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.

## దొడ్డి కొమురయ్యకు నివాళులు

**మెట్‌పల్లి ఏప్రిల్ 04 (ప్రజా మంటలు):** దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా మెట్‌పల్లి టౌన్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన బిజేపి నాయకురాలు, మాజీ జిల్లాపరిషత్ చైర్పర్సన్ తుల ఉమ, ఆయన ఉద్యమాన్ని గుర్తు చేసుకొని, ఆయన



చిత్ర పటాన్ని పూలతో సత్కరించారు. యువత దొడ్డి కొమురయ్య స్ఫూర్తి తో ముందుకు పోవాలని, ఆయన త్యాగాన్ని అలవర్చుకోవాలని, న్యాయం కోసం పోరా డాలని తుల ఉమ పిలుపు నిచ్చారు.

## కలెక్టరేట్ ముందు
# ఎల్.హెచ్.పి.ఎస్ ధర్నా

**మహబూబాబాద్ ఏప్రిల్ 04 (ప్రజా మంటలు):** డాక్టర్ ప్రీతి న్యాయ పోరాట కమిటీ మరియు గిరిజన ప్రజా సంఘాల పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముందు మహా ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడానికి వెళుతుండగా పోలీసులు విచక్షణ రహితంగా ఎల్ హెచ్ పి ఎస్ కార్యకర్తలను, ఇతర గిరిజన సంఘాల కార్యకర్తలను అడ్డుకొని జులుం ప్రదర్శించారు. పోలీసు వైఖరిని నిరసిస్తూ ఎల్.హెచ్.పి.ఎస్ ఇతర గిరిజన సంఘాలు కలెక్టరేట్ లో పోలీసులతో వాగ్వివాదానికి దిగినారు.

అనంతరం 2 గంటల పాటు కలెక్టరేట్ లోపల తీవ్ర నిరసనను తెలియజేయడం తో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ బయటికి వచ్చి గిరిజన సంఘాల నాయకులతో మాట్లాడి మెమోరాండం తీసుకోని, గిరిజన సంఘాలు లేవనెత్తుతున్న అంశాలను ప్రభుత్వం దఅష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గిరిజన సంఘాలకు ఏర్పడిన



అసౌకర్యానికి చింతిస్తున్నానని చెప్పడంతో శాంతించారు.

ఈ సందర్భంగా ఎల్.హెచ్.పి.ఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థిని డాక్టర్ ప్రీతీ ని హత్య చేసిన వారిని ప్రభుత్వం కాపాడాలని చూస్తున్నదని, గిరిజనుల పట్ల వివక్షత చూపిస్తున్నారని రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు.

ఉన్నత విద్యాలయాల్లో ర్యాగింగ్ నిరోధకానికి డాక్టర్ ప్రీతి పేరిట ప్రత్యేక ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు మరియు డాక్టర్ ప్రీతి పేరిట రాష్ట్రంలోని ఒక మెడికల్ కాలేజీకి డాక్టర్ ప్రీతి మెడికల్ కాలేజ్ గా నామకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే చలో ప్రగతి భవన్ కార్యక్రమం తీసుకుంటామని హెచ్చరించారు డాక్టర్ ప్రీతి కుటుంబానికి 5 కోట్ల రూపాయలు ఎక్స్గ్రేషియా గ్రూప్ వన్ ఉద్యోగం ఇచ్చే విధంగా జీవో జారీ విటమి చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్, జిల్లా అధ్యక్షులు బడ రమేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి భానోత్ సునీల్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి పోరిక ఉదయ్ సింగ్ నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, అజ్మీర వెంకట్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొట్టం ఉపేందర్, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీ మొఘల్‌పురాలో దొంగల బీభత్సం

### ఇంట్లోకి చొరబడి బంగారం దోపిడీ

**హైదరాబాద్,ఏప్రిల్3 (ప్రజా మంటలు):** పాతబస్తీలోని మొగల్ పురాలో దోపిడీ దొంగలు బీభత్సం చేశారు. బంగారు ఆభరణాలు తయ్యారు చేసే ఓ ఇంట్లోకి అక్రమంగా చోరబడింది దోపిడీ గ్యాంగ్. ఇంట్లో ఉన్న వారిపై విచక్షణారహితంగా దాడి చేసి.. అల్మరా తాళాలు పగల గొట్టి అందులో ఉన్న 300 గ్రాముల బంగారు ఆభరణాల చోరి చేశారు దుండగులు.దొంగిలించిన బంగారంతో పారి పోతున్న నలుగురు దొంగలను స్థానికులు పట్టుకొని చితకబాదారు. ఈ దాడిలో గాయపడ్డ నలుగురు దొంగలకు గాయాలైయ్యాయి.

దుండగులు వారి నుండి తప్పించుకొని బంగారు ఆభరణాలతో పరారైయ్యారు. వెంటనే బాధితులు మొగల్ పురా పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్నా పోలీసులు.. బీభత్సం సృష్టించిన ఆ నలుగురు దుండగులు ఎవరు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.





## పేరులోనే గుడి కట్టుకున్న మందిరం వెంకటేశ్వర శర్మ

### భక్తుల హృదయంలోనే ఎప్పుడు ఉంటాడు

# శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ

**జగిత్యాల, ఏప్రిల్ 3 (ప్రజా మంటలు):** గుడి కట్టడానికి ఎన్నో కష్టాలు పడి చందాలు వసూలు చేసి గుడి కడతారని పేరులోనే గుడి కట్టుకున్న వ్యక్తి రామ మందిరం వెంకటేశ్వర శర్మ అని శ్రీశ్రీశ్రీ మాధవానంద స్వామి సరస్వతి అన్నారు రామునికి మందిరం ఏదైనా ఉందా? అంటే వెంకటేశ్వర శర్మ హృదయమే (హృదయమే) మందిరము అని పేర్కొన్నారు.

మందిరం వెంకటేశ్వర శర్మచే రచించబడిన శ్రీమద్రామాయణ తెలుగు చూర్ణిక గ్రంథాన్ని జిల్లా కేంద్రంలోని మార్కండేయ మందిరంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి నంబి వేణుగోపాలచార్య గార్ల చేతుల మీదుగా పుస్తక ఆవిష్కరణ జరిగింది . మొట్టమొదట వెంకటేశ్వర శర్మ కుమారులు స్వామి వారికి పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సంస్కృతం రాని సామాన్యుల కోసం శ్రీమద్రా మాయణం చూర్ణిక తెలుగులో శర్మ రాశారని గుర్తు చేశారు "జయంతితే సుకృతినో" అన్న నానుడి ఉటంకిస్తూ మంచి పనులు (మంచి కావ్యము) సామాన్యుల కోసం అక్షరబద్ధం చేసిన వెంకటేశ్వర శర్మ మరణించినప్పటికీ కీర్తిరూపం లో జీవించి ఉంటారని ఆత్మ, శాంతి లాంటి పదాలు శర్మ గురించి పలకకండి అన్నారు. అదృశ్యం తనశ్యం అన్న ఉదాహరణ ద్వారా దేహం శాశ్వతం కాదని దేహరూపకమైన బంధనమును విడిచి చైతన్య రూపమైన అందరిలో శర్మ ఉంటాడని ఆత్మ శాంతి అనే పదాలు అందుకే పలకరాదని పేర్కొన్నారు. తనకంటే ముందు భాషణం చేసిన నంబి వేణుగోపాలాచార్య మాటలను గుర్తు చేస్తూ ఆయనకు ఓ కాలేజీ ఉండేదని తనకు ఓ కాలేజ్ ఉండేదని ఇద్దరిలో లేనిది లేజీ అని నంబి వేణుగోపాల ఆచార్య గుర్తుచేసిన హాస్య చతురక్తిని స్వామి వారు తిరిగి గుర్తుచేసి భక్తులను కాసేపు నవ్వించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక విశిష్టతను స్వామి వారు అనుగ్రహ భాషణం చేశారు అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. అంతకముందు స్వామి వారు ఆలయం చేరుకోగానే మంగళహారతులతో స్వాగతం పలికారు కార్యక్రమం నిర్వహణ చేసిన నవదుర్గ సేవా సమితి సభ్యులకు మరియు ఆలయ కమిటీ సభ్యులకు స్వామీజీ చేతుల మీదుగా ప్రసాదము ఆశిస్సులు అంద చేశారు. వెంకటేశ్వర శర్మ కుమారులు భారవి శర్మ, రాజగోపాల్ శర్మ ,కోడళ్ళు, కుమార్తెలు ,వెంకటేశ్వర శర్మ ధర్మ పత్ని చంద్రకళ , బ్రాహ్మణ సంఘ సభాపతి తిగుళ్ల. సూర్యనారాయణ శర్మ, అన్యారంభట్ల. సాంబయ్య శర్మ, రుద్రంగి .గోపాలకృష్ణ, విశ్వనాథ శర్మ, రావులపెల్లి. శేషు శర్మ ,సిరిసిల్ల మధుసూదన్ శర్మ, కొత్తపెల్లి సత్యనారాయణ శర్మ, విట్టల్ శర్మ, రేపల్లె హరికృష్ణ, చాకుంట. వేణు మాధవరావు శ్రీధర .గణపతి శర్మ, సిరిసిల్ల. వేణుగోపాల్, బట్టాజి. గోపాల్ శర్మ, మార్కండేయ మందిరం ఆలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, బండపల్లి .ప్రసాద్ శర్మ, మహదేవ్ శర్మ, పాలెపు. రాజేశ్వర శర్మ, కొత్తపల్లి. శ్రీనివాస్ శర్మ, టీవీ సత్యం ,టీవీ సూర్యం నవదుర్గ సేవాసమితి భక్త బృందం, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గం భక్త బృందం పాల్గొన్నారు.







## కళాక్షేత్రలో లైంగిక వేధింపులు

### అసిస్టెంట్ ప్రొఫెసర్ హరిపద్మన్ అరెస్ట్

**చెన్నై,ఏప్రిల్3(ప్రజామంటలు):** లైంగిక వేధింపులకు గురిచేశారని పూర్వ విద్యార్థిని చేసిన ఆరోపణలపై ప్రతిష్టాత్మక కళాక్షేత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ హరిపద్మన్‌ను సోమవారం తమిళనాడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'పద్మన్ నన్ను లైంగిక వేధింపులకు గురిచేశాడు. ఓసారి నన్ను తన ఇంటికి రమ్మన్నాడు. దానికి నేను నిరాకరించాను. దాంతో అతను డ్యాన్స్ డ్రామాలో ఓ కీలకమైన పాత్రని తీసుకుని వేధించేందుకు ప్రయత్నించాడు. ప్రొఫెసర్ వేధింపుల వల్ల నేను పోస్ట్ గ్రాడ్యుయేట్ డ్యాన్స్ ప్రోగ్రామ్ నుండి తప్పుకున్నాను' అని ఆమె ఆరోపించారు. కాగా, కళాక్షేత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ పద్మన్‌తోపాటు, ముగ్గురు రిపర్టరీ ఆర్టిస్టులు సంజిత్ లాల్, సాయి కృష్ణన్, శ్రీనాథ్‌ల లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా 90 మంది విద్యార్థులు గత గురువారం తమిళనాడు రాష్ట్ర మహిళా కమిషన్ చీఫ్ ఎ.ఆర్ కుమారికి లేఖ రాశారు. ఈ విషయంపై కుమారి మీడియాతో మాట్లాడుతూ... 'ఈ ఇన్‌స్టిట్యూట్‌లో 2008 నుండి లైంగిక వేధింపులు ఉన్నాయని పూర్వ విద్యార్థులతో సహా అందరూ నాతో చెప్పారు. లైంగిక ఆరోపణలకు సంబంధించిన నివేదికను నేను ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్‌కి సమర్పిస్తాను. ఈ నివేదికను స్టాలిన్ పరిశీలించిన తర్వాత తదుపరి చర్యల కోసం ప్రభుత్వం పోలీసులను నిర్దేశిస్తురది' అని ఆమె అన్నారు.

## ప్రధాన వక్తగా శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి

### ఈ దేశంలో ఇద్దరికీ మాత్రమే ఆధార్ కార్డులు ఇవ్వాలి



## ఘనంగా వీర హనుమాన్
# విజయ శోభాయాత్ర

**జగిత్యాల, ఏప్రిల్ 3 (ప్రజా మంటలు):** వీర హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో వీర హనుమాన్ విజయ యాత్ర పేరిట శోభాయాత్ర నిర్వహించారు శోభాయాత్ర పట్టణంలోని మంచినీళ్ల భావి వద్ద గల శ్రీమడలేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభమైంది ప్రత్యేక వాహనంపై శ్రీరామచంద్రుని విగ్రహాన్ని ఉంచి శోభ యాత్ర కొనసాగించారు. శోభాయాత్రలో ఆధ్యాత్మిక పాటలకు అనుగుణంగా దీక్ష స్వాములు భజనలు చేస్తూ శోభాయాత్రను కొనసాగించారు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు ఇదిలా ఉండగా కార్యక్రమానికి ప్రధాన వక్తగా శ్రీపీఠం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి విచ్చేసి భక్తుల ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఈ దేశంలో ఆధార్ కార్డులు ఇద్దరికి మాత్రమే ఇవ్వాలని వారిలో హిందూ జీవనం కొనసాగిస్తున్న వారు ఒకరు మరొకరు హిందువులను గౌరవించేవారు వీరికి మాత్రమే ఆధార్ కార్డులు ఇవ్వాలని స్వామీజీ అన్నారు తను ఏ ఒక్క వర్గాన్ని దృష్టిలో ఉంచుకొని మాట్లాడడం లేదని అన్నారు ఉత్తర భారతదేశం, దక్షిణ భారతదేశము రెండు పవిత్రమైన వేనని శ్రీరామచంద్రుడు ఉత్తర భారత దేశంలో జన్మిస్తే, హనుమంతుడు దక్షిణ భారతదేశంలో జన్మించారని అదేవిధంగా శ్రీకృష్ణ పరమాత్మ ఉత్తర భారత దేశంలో జన్మించినప్పటికీ దక్షిణ భారతదేశంలోని గురువాయూర్ లో నివసించారని గుర్తు చేశారు. జగిత్యాలలో రోడ్డు పై నుండి నేను మాట్లాడుతున్న మాటలు జగమంతా చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. తాను అన్ పార్లమెంటరీ పదాలు మాట్లాడడం లేదని తెలిపారు .కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు వివిధ ప్రాంతాల నుండి శోభ యాత్రలో పాల్గొన్నారు. స్థానిక విశ్వహిందూ పరిషత్ నాయకులు, బజరంగ్ దళ్, వివిధ హిందూ సంస్థల నాయకులు పాల్గొన్నారు. శోభాయాత్రలో మహిళలు కోలాటాలు చేస్తూ రామచంద్రుని ప్రత్యేక శకటంపై ఉంచిన రథం ముందు ఆధ్యాత్మిక కీర్తనల కనుగుణంగా శోభాయాత్ర లో పాల్గొన్నారు .ఇదిలా ఉండగా అంతకు ముందు శ్రీశ్రీశ్రీ పరిపూర్ణానంద స్వామి శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారి మూల మూర్తులను దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు సిరిసిల్ల. పార్థసారథి శర్మ స్వామివారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజ నిర్వహింప చేశారు. రజక సంఘం ఆలయ అధ్యక్షులు పెద్దింటి రాజు దేవరాజు పలువురు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.







## మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

**భీమదేవరపల్లి ఏప్రిల్ 02 (ప్రజామంటలు):** మహనీయుల మాసంగా పిలుచుకునే ఏప్రిల్ నెలలో జరుపుకునే బాబు జగ్జీవన్ రామ్ జయంతి, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ 2023 ను ములుకనూరులో ఎన్నుకున్నారు.



ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా ములుకనూర్ సర్పంచ్ మాడుగుల ప్రెస్ కొమురయ్య, చైర్మన్ గా మాడుగుల అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కండె చక్రపాణి, తాళ్లపల్లి మధుకర్, అంబాల చక్రపాణి, బొల్లంపల్లి రమేష్, ఇమ్మడి విజయ్, ప్రధాన కార్యదర్శిగా బొల్లంపల్లి ప్రకాష్, సహాయ కార్యదర్శిగా కండె సంజీవ్, సిద్ధమల్ల రమేష్ కోశాధికారిగా రుద్రాక్ష కుమార్ లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా సంపత్, తాళ్లపల్లి అశోక్, చుంచు రమేష్, అందేసి రాజు, బుసుమల్ల రాజు, నాగిల్ల రాజయ్య, మాడుగుల సంపత్, ఐలపాక స్వామి, తాండ్ర అశోక్, గొర్రె సదానందం, ఏల్తూరు ప్రేమ్ రాజ్, మాడుగుల తిరుపతి, పార్నందుల సురేష్, వేల్పుల వెంకటేష్, మాడుగుల కోటి, మాడుగుల శివ, కడారి బాబులు కొనసాగనున్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**చిగురుమామిడి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలోని కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 218 మంది విద్యార్థులకు గాని 218 విద్యార్థులు హాజరయ్యారు. ఇందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో 51 మంది విద్యార్థులకు గాను 51 విద్యార్థులు హాజరైనారు. మొత్తం మండలంలో రెండు సెంటర్లకు 269 విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు అధికారులు తెలిపారు సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించినట్లు



ఎస్సై సామల రాజేష్ తెలిపారు. మొదటిరోజు ఎలాంటి సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగినవి పరీక్షల ప్రారంభానికి ముందు నవాబుపేట్, రామంచ, ముదిమాణిక్యం, ఇందుర్తి, ఓగులాపూర్, గాగిరెడ్డిపల్లి, బరిగలపల్లె, గునుకులపల్లి, గ్రామాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్న వారికి ఆల్ ద బెస్ట్ చెప్పి ఈ సంవత్సరం ఆరు పరీక్షలు మాత్రమే గతంలో 11 పరీక్షలు నిర్వహించారు. కావున విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని మనోధైర్యంతోపాటు అనంతరం విద్యార్థులకు పలు సూచనలు చెప్పిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదే రఘునాథ్ రెడ్డి స్కూల్ చైర్మన్ ఉస్మాన్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఉన్నారు

## నా ప్రాణం ఉన్నత వరకు మీ వెంటే ఉంటానన్న ఎమ్మెల్యే

### బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**మెట్ పల్లి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** నాలో ప్రాణం ఉన్నత వరకు మీ వెంటే ఉంటానని మెట్పల్లి పట్టణంలోనని వెంకటరెడ్డి గార్డెన్లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలను ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ వారి బాగోగులు చూసుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని కేసీఆర్ ప్రభుత్వం



రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందని, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ స్థానంలోకి తీసుకెళ్తుదని ఎమ్మెల్యే విద్యాసాగర్రావు పేర్కొన్నారు. అర్హులైన వారందరికి డబుల్ బెడ్రూంలు, ఆసరా పెన్షన్, రైతు బంధు, రైతు బీమ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లాంటి పథకాలను అందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థుల కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యారంగానికి ఇతోదికంగా కృషి చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర యువనాయకుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కలమతాల మధ్య చిచ్చుపెడుతూ బీజేపీ రాజకీయ లబ్దిపొందాలని చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస చైర్మన్ చంద్రశేఖర్రావు, మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**ధర్మపురి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** మండలంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో 695 మంది విద్యార్థులు తరగతి పరీక్షలకు హాజరైనట్లు మండల విద్యాధికారి బత్తుల భూమయ తెలిపారు. మొదటి రోజు తెలుగు పరీక్ష కు జిల్లా పరిషట్ ఉన్నత (బాలికలు) పాఠశాలలో 176 మందికి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో



174 మందికి 173 మంది, చైతన్య భారతి విద్యానికేషన్ పాఠశాలలో 103 మందికి, మగ్గిడిలో 243 మంది హాజరైనట్లు మోడల్ స్కూల్ తెలిపారు. చీఫ్ సూపరిండెంటెంట్స్ సిహెచ్. రాజున్న, కిశోర్ బి. హరికిరణ్, కె. పోచయ్య, డిపార్ట్మెలంట. ఆఫీసర్స్ చంద్రహారి, సంతోష్ కుమార్, గంగయ్య. ఆర్. రాజయ్యలు పరీక్షలను నిర్వహించారు.

## పొలాల్లోకి దూసుకెళ్లిన ప్రైవేట్ స్కూల్ బస్సు

**కోహెడ ఏప్రిల్ 02 (ప్రజామంటలు):** డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు పొలాల్లోకి దూసుకెళ్లింది అదృష్టవశాస్తు ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. వివరాల్లోకెళితే మండలంలోని రేగులపల్లి శనిగరం గ్రామానికి చెందిన సెయింట్ విన్సెంట్ పల్లోటి హైస్కూల్ కు చెందిన స్కూలు బస్ విద్యార్థులను తీసుకొని వస్తుండగా డ్రైవర్ అజాగ్రత్తతో బస్సులు నడపడం



మూలాన పొలాల్లోకి దూసుకెళ్లింది. ప్రమాద సమయంలో సుమారు 45 మంది పైగా విద్యార్థులు స్కూల్ బస్సులో ఉన్నారు. అదృష్టవశాత్తు పిల్లలు ఎవరికీ ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు.

## చిరు ధాన్యాలు, పోషక విలువలపై అవగాహన

**లింగాల ఘనపురం ఏప్రిల్ 03 (ప్రజమంటలు):** జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం కుందారం గ్రామంలో గ్రామ సర్పంచ్ చాడ సుగుణ అధ్యక్షతన సెక్టార్ సూపర్వైజర్ బి. సావిత్రి సమక్షంలో చిరు ధాన్యాలు వాటి పోషక విలువలపై తల్లులకు, పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు, అంగన్వాడీ



టీచర్లు కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎం. రజిత, అంగన్వాడి టీచర్లు ఏఎలెంద్ర, ఉమారాణీ, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో కార్యక్రమం

**●విస్తృతంగా పర్యటించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి**

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** తెలంగాణ అమరుల త్యాగాల సాక్షిగా అధికారం హస్తగతం చేసుకొని ఈనాడు తెలంగాణ పదం లేకుండా చూస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమని పిసిసి సభ్యులు మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం జనగామ మండలంలోని గోపరాజుపల్లి పెద్దపహాడ్, ఓబుల్ కేశవాపూర్, సిద్దెంకి గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం ముందు వరుసలోనే ఉండి తెలంగాణ సాధన కోసం మీ అందరి సహకారంతో స్వరాష్ట్రాన్ని సాధించుకుంటే, ఈనాడు రాబందుల ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం దోచుకుంటున్నారు. చేర్యాల నియోజకవర్గంలోని లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో నేను శాసనసభ్యునిగా నాకున్న అనుభవంతో గోదావరి ఎత్తిపోతల పథకాన్ని చేర్యాల నియోజకవర్గానికి తీసుకువచ్చి ఇక్కడి ప్రాంత రైతులు వ్యవసాయం చేసుకొని ఏ ఒక్క రైతు కూడా తన వ్యవసాయ భూములను ఆనాడు అమ్ముకోవద్దని నేను చెప్పిన అన్నారు. ఆనాడు నేను సాగునీటి ప్రాజెక్టులను తీసుకువస్తే ఈ ప్రాంత రైతుల ప్రయోజనాలను పనంగా పెట్టి స్థానికేతరుడైన ముత్తిరెడ్డి తన వ్యవసాయ భూమి ఉన్న హనుమంతపూర్ లోని ఆయన వ్యవసాయ పొలాలు పండించుకున్నారు తప్ప బొమ్మకూరు, గండిరామార%శీ%, లద్నూరు ,వెల్దండ ప్రాంత రైతులకు వ్యవసాయానికి నీరు ఇవ్వకుండా దౌర్జన్యంగా హనుమంతపూర్ లో తన వ్యవసాయ క్షేత్రానికి నీళ్లు మళ్లించుకోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఖబర్దార్ ముత్తిరెడ్డి రానున్న రోజుల్లో అక్రమాలు అన్నింటిని బయటపెట్టి శంకరగిరి మాన్యాలకు పంపడం తధ్యమని, ఈ సందర్భంగా ఈ ప్రాంత ప్రజల సాక్షిగా చెబుతున్నారు. జనగామ ప్రాంత ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఈ నియోజకవర్గంలో నీ బంధువులతోటి నువ్వు దోచుకుంటున్నది వాస్తవం కాదా అని చెప్పి ఈ సందర్భంగా అడుగుచున్నాను. శాసనసభ్యులుగా ఉండి ఈ ప్రాంత విద్యార్థులకు విద్యాబోధన కోసం నేను సొంత డబ్బులతోటి భూములు కొని విద్యాసంస్థలు నెలకొల్పితే ఈ ప్రాంత శాసనసభ్యులుగా ఉండి ఈ ప్రాంత ప్రజల భూములు లాక్కోవడం నీది దుర్మార్గమైన చర్య కాదా అని అడుగుతున్నాన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి ప్రజల యొక్క నడ్డి విరుస్తూ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాలు కూడా అమలు చేయలేదని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎంతో చైతన్యమైన ఈ ప్రాంత ప్రజలు రానున్న ఎన్నికల్లో మీ దగ్గరికి వచ్చే ఈ కుహనా రాజకీయ పార్టీల నాయకులకు బుద్ధి చెప్పాలని చెప్పి మీకు అందరికీ తెలియజేస్తున్నాన్నారు. జనగామ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి గోదావరి జలాలను తీసుకొచ్చే బాధ్యత నాది అన్నారు. స్థానికేతరుడైన ముత్తిరెడ్డి ఈ జనగామ నియోజకవర్గంలో దోచుకోవడానికి తప్ప ప్రజల సంక్షేమం కోసం కాదని అన్నారు. ఈ ముత్తిరెడ్డి చేసిన అరాచకాలు అన్నింటిని బయటపెట్టి ఈ ప్రాంత ప్రజలకు విముక్తి కల్పించేదాకా ఈ ప్రాంతం నుంచి కొట్టేదాకా ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని సూచిస్తున్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి గడపకు తీసుకెళ్లే బాధ్యత మనందరి ఉందని అన్నారు. చాలా తక్కువ సమయం ఉన్నందున ప్రతి కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరించాలని చెప్పి ఈ సందర్భంగా సూచిస్తున్నామన్నారు. దొడ్డి కొమురయ్య వర్థంతి సందర్భంగా సిద్దెంకి గ్రామంలో ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు దాసరి రవి విగ్రహాలకు కూడా కార్యక్రమంలో నివాళులర్పించి వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,జనగామ పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు వంగాల మల్లారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల చందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్ధారెడ్డి మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి , మాజీ కౌన్సిలర్లు చారబుడ్ల దయాకర్



రెడ్డి, మోటే శ్రీనివాస్ ,ఆకుల లక్ష్మయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి సిద్ధిరాములు, నూకల బాల్ రెడ్డి,జాయ మల్లేషం, బొట్ల నర్సింగరావు, బచ్చన్నపేట ఎంపీటీసీ నల్లగోని బాలకిషన్, జంగిటి విద్యానాథ్, అమృత రెడ్డి, మోహన్ రెడ్డి, కరుణాకర్, పసరమడ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు దేవులపల్లి నారాయణ, సూదగని కృష్ణ, కుర్రెముల రవి కుమార్, ధరావత్ లక్ష్మీ, గోపరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, జిల్లా నాయకులు దాసరి శేఖర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడకంచి అనిల్, గ్రామ ఉపాధ్యక్షుడు కడకంచి కొమురయ్య, సొడబోయిన రాజు, లింగాల రాజేందర్ రెడ్డి, లింగాల సత్తిరెడ్డి, దాసరి చిన్న సిద్దులు, శివరాత్రి పరశురాములు, పైడిపల్లి రవి, లింగాల వెంకట్ రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పిడుగు రమేష్, మేకల సిద్దులు, నరూండ్ల సిద్దులు, లింగాల వెంకట్ రాంరెడ్డి, పెద్దపహాడ్ గ్రామ సర్పంచ్ శ్రీలత-శ్రీధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదుల రమేష్, నామాల పెద్ద రాములు, భిక్షపతి, లక్ష్మా రెడ్డి ,ఈదుల ఉప్పలయ్య,ఉప సర్పంచ్ విజయ శంకర్, లక్ష్మయ్య, ఓబుల్ కేశవ పూర్ గ్రామ నాయకులు జన్నెపల్లి జనార్దన్ రెడ్డి , ముత్యాల రాజిరెడ్డి, దూసరి ఉప్పలయ్య , కాసిరెడ్డి మల్లారెడ్డి , మోకు రవీందర్ రెడ్డి, మోకు రామిరెడ్డి, సిద్దెంకి గ్రామ సర్పంచ్ సుంకరి నిర్మల, శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ ఉపేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము బాలమైసయ్య, సేవదల్ జనగామ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు బాల నర్సయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### ప్రధాని మోడీ మా ప్రశ్నలకు సమాధానం చెప్పేవరకు

# పోస్ట్ కార్డు ఉద్యమం ఆగదు

**కరీంనగర్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ పిసిసి పిలుపుమేరకు నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్వర్యంలో జిల్లా ప్రధాన పోస్టాఫీసు ధగ్గర రాహుల్ గాంధీ గారికి మద్దతుగా పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్.టి సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రహెమత్ హుస్సేన్ మాట్లాడుతూ, ఈ దేశంలో కోట్ల రూపాయల మేర బ్యాంకు రుణాలు తీసుకొని వాటిని చెల్లించకుండా దొంగతనంగా దేశం విడిచి పారిపోయిన వ్యాపారులంతా గుజరాత్ కు చెందిన వారే అని 2019 ఎన్నికల ప్రచారంలో దేశాన్ని అప్పుల ఊబిలో నుంచి పారిపోయిన వారంతా మోడీ అని పేర్లు పెట్టుకున్న వారే పని చేసిన వ్యాఖ్యలపై మోడీ అనే పేరు లో తన ఇంటిపేరు ఉందని ప్రధాని నరేంద్ర మోడీ సూరత్ కోర్టులో పరువు నష్టం కేసు వేయించి రాజకీయ కుట్రతో రాహుల్ గాంధీ ని పార్లమెంటు నుండి బహిష్కరించడం మోదీ నియంత పాలనకు నిదర్శనమని అన్నారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ అంబానీ అదానీలకు దోచిపెడుతున్నారు, అదాని వ్యాపారాల షేర్లు పడిపోవడం వల్ల ఈ దేశ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారింది. దీనిపై హిండేన్ బర్గ్ సంస్థ వాస్తవాలు బయటపెట్టింది, అలాగే అదానీ ప్రపంచంలో 609 వ స్థానం నుంచి 2 వ స్థానానికి ఎలా వచ్చాడో చెప్పాలని, అనుభవం లేని అదానీ కి 6 ఎయిర్పోర్ట్ లు ఎలా ఇచ్చారని, కరోనా లాక్ డౌన్ తో దేశం ఆర్థిక వ్యవస్థ పడిపోతే, అదానీ మాత్రం అత్యంత సంపన్నునిగా ఎలా ఎదిగాడని వాటి నిజా నిజాలు ప్రజలకు తెలియజేయడం కోసం జేపిసి వేయాలని పార్లమెంటు సాక్షిగా రాహుల్ గాంధీ గారు ప్రశ్నిస్తే ప్రధాని నరేంద్ర మోడీ నిజాలు ప్రజలకు చెప్పకుండా, అవినీతిని ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీ గారిని జైల్లో పెట్టదలుచుకున్న మోదీని దొంగ అని ప్రస్తావించినందుకే రాహుల్ గాంధీ గారిని జైల్లో పెట్ట కలుసుకున్న దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ




మోడీని దొంగ అని కచ్చితంగా పిలుస్తారని వారందరినీ జైలుకు తరలించాలంటే ఈ దేశంలో సరిపోవని హెచ్చరించారు. రాహుల్ గాంధీని పార్లమెంటు నుండి బహిష్కరించడం పై దేశవ్యాప్తంగా కాకుండా విదేశాలలో కూడా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయని, మోడీ ఈ దేశం పరువు తీస్తున్నారని ఎద్దేవా చేశారు, రాహుల్ గాంధీ గారు వేసిన ప్రశ్నలకు ప్రధాని నరేంద్ర మోడీ సమాధానం చెప్పే వరకు మేము పోస్ట్ కార్డు ఉద్యమం చేస్తూనే ఈ ఆందోళన కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహమత్ హుస్సేన్, వెన్న రాజ మల్లయ్య, మడుపు మోహన్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కుర్ర పోచయ్య, కాడే శంకర్, రామిడి రాజిరెడ్డి, బొబ్బిలి విక్టర్, పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆడెపు రంగన్న, షబానా మహమ్మద్, వంగల విద్యాసాగర్, జీడి రమేష్, ధర్నా సింగ్ ,మెతుకు కాంతయ్య, పోరండ్ల రమేష్, ముక్క భాస్కర్, షహేన్షా, ఎస్డి అజ్మత్, నదీమ్, హనీఫ్, కమల్, పోతుగంటి శ్రీనివాస్, జిలకర రమేష్, పరదాల లింగమూర్తి పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఇమేజ్ కోసం కొమ్మూరి యాత్ర

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** కాంగ్రెస్ గ్రామ, మండల, జిల్లా వ్యవస్థలకు తెలియకుండా తన వ్యక్తిగత ఇమేజ్ ని పెంచుకోవడం కోసం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఓ యాత్ర కొనసాగిస్తూ ఉన్నారని జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొన్నే మహేందర్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఇదువరకే జనగామ నియోజకవర్గంలో మండల నాయకులతో పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య హత్ సే హత్ జోడో యాత్ర నిర్వహించారన్నారు. జనగామ మండల అధ్యక్షులకు, జిల్లా కమిటీ సభ్యులకు అనుబంధ సంఘం నాయకులకు మండల సీనియర్ నాయకులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఒంటెత్తుపోకడలతో ఒక్కడే తిరిగి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతూ పార్టీని భ్రష్టు పట్టించే విధంగా నడుచుకోవడం ఏంటని ప్రశ్నించారు. పెద్దారాంచర్ల గ్రామంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి యాత్రను బహిష్కరించారని తెలిపారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హత్ సే హత్ జోడో యాత్ర పేరుతో ఓ యాత్ర నిర్వహించడం చేత ప్రజలకు తప్పుడు సంకేతం వెళ్లే విధంగా నడుచు కోవడంతో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మీద పార్టీ అధిష్టానానికి, క్రమశిక్షణ



కమిటీకి, పిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కు కంప్లైంట్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, జనగామ మండల ఉపాధ్యక్షులు గుజుల మధు, వట్నాల రామకృష్ణ, యండి సర్వర్, జనగామ మండల ప్రధాన కార్యదర్శి సలెంద్ర శ్రీనివాస్, బిసి సెల్ జనగామ మండల అధ్యక్షులు కురాకుల నాగరాజు, మైనార్టీ సెల్ జనగామ మండల అధ్యక్షులు యండి యాసిన్, యూత్ కాంగ్రెస్ నాయకులు బత్తిని నిఖిల్, కర్రే పరుశురాములు, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## భాజపా నాయకులు పూదరి నిశాంత్ కార్తికేయకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రధాని నరేంద్రమోడీ

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ నీ బూత్ స్థాయి లో బలోపేతం చేయడానికి కష్టపడుతున్న నాలాంటి ఒక సాధారణ కార్యకర్తని గుర్తించి నా జన్మదినం సందర్భంగా నన్ను దీవించి నాకు శుభాకాంక్షలు తెలియజేసిన మన ప్రియతమ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్ పిఎంఓ నుండి నాకు శుభాకాంక్షలు తెలుపుతూ లేఖ మెయిల్ ద్వారా రావడం నా అదృష్టం గా భావిస్తున్నాను. పార్టీ కోసం, దేశం



కోసం, మన సమాజ నవ నిర్మాణం కోసం, రెట్టింపు కష్టపడే ఉత్సాహాన్ని, స్ఫూర్తిని కలిగిస్తూ నాకు ధైర్యాన్ని, ప్రోత్సాహాన్ని మన ప్రియతమ ప్రధానమంత్రి గారు వారి లేఖ ద్వారా అందజేశారు. భారతీయ జనతా పార్టీ కోసం పదవులు ఆశించకుండా కష్టపడే ప్రతి కార్యకర్త కు అండగా తాను ఎల్లప్పటికీ ఉంటానని వారు మరోమారు నిరూపించారు. అని భారతీయ జనతా పార్టీ నాయకుడు పూదరి నిశాంతి కార్తికేయ తెలిపారు.

## ధరూర్ లో హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష

### కలిసి బిక్ష చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల అర్బన్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండల ధరూర్ గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష కార్యక్రమం( అన్నదానం) లో పాల్గొని స్వాములతో కలిసి బిక్ష చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అంతకుముందు ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి ఆశీర్వదించిన పూజారులు, స్వాములు.



ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మెన్ దామోదర్ రావు, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, సర్పంచ్ ప్రభాకర్, ఉప సర్పంచ్ మహేష్, గ్రామ శాఖ వెంకటి, నాయకులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# పైడిపల్లిలో అభివృద్ధి పనులు

**వెల్గటూరు ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం పైడిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 12 కోట్లతో రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన, అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల



కమలాకర్, కొప్పుల ఈశ్వర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జెడ్పీ చైర్మన్లు దావ వసంత సురేష్, పుట్ట మధు, జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, డిసిఎంఎస్ చైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ యాస్మిన్ బాషా, ఎస్పీ భాస్కర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ ఐక్యవేదిక కరపత్రం ఆవిష్కరణ

**బుగ్గారం ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** బుగ్గారం మండలం జడ్పిటిసి బాదినేని రాజేందర్ చేతుల మీదుగా సోమవారం తెలంగాణ మాదిగల ఐక్యవేదిక కరపత్ర ఆవిష్కరణ జరిగింది .ఈనెల ఆరవ తేదీన ఎండపల్లి మండలం లోని జేపిఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే మాదిగల ఐక్యవేదిక బహిరంగ సభకు మాదిగ సామాజిక వర్గీయులందరూ ఏకతాటిగా



తరలి రావాలని జగిత్యాల జిల్లా కన్వీనర్ దూడ జీవన్ పిలుపునిచ్చారు . మాదిగల న్యాయపరమైన కోరికలు ప్రభుత్వ భూములలో సాగులో ఉన్న వారందరికీ పట్టా పాస్ బుక్కులు జారీ చేయాలని, ఇల్లు లేని మాదిగ కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు ఇవ్వాలని అన్నారు. మాదిగ కమ్యూనిటీ హాలులలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, మాదిగ డప్పు కళాకారులకు మహిళా కోలాట కళాకారులకు 3000 జీవన భృతి కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగల ఐక్యవేదిక జగిత్యాల జిల్లా కన్వీనర్ దూడ జీవన్ బుగ్గారం మండల కన్వీనర్ నక్క శంకర్, దళిత నాయకులు చీపల్లి పోచమల్లు, నక్క గంగారాం న్యాతరి కళ్యాణ్ , న్యాతరి రాకేష్ ,దూడ శంకర్, దూడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**కోరుట్ల ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** పట్టణంలోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో కుట్టు మిషన్‌లను ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవు తుందని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల



విద్యాసాగర్ రావు అన్నారు. ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు మూడు నెలలు శిక్షణ ఇచ్చారని వారిలో 80 శాతం హాజరు శాతం ఉన్న 70 మంది మహిళలకు కుట్టు మిషన్, ధ్రువీకరణ పత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మున్సిపల్ వైస్ చైర్మన్ పవన్, వార్డ్ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రంను తనిఖీ చేసిన డిఇఓ

### పరీక్ష రాస్తున్న ప్రత్యేక అవసరాల విద్యార్థి

**హుజురాబాద్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు హుజురాబాద్ మండలంలో ప్రశాంతంగా జరిగినట్లు హుజురాబాద్ ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూ శాతవాహన హై స్కూల్ మాంటిసోరి హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల లలో, చెల్పూర్ లో ఒక కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ ఐదు పరీక్షా కేంద్రాలలో 899 మంది విద్యార్థులకు కేటాయించగా మొదటి రోజు 4 గురు గైర్హాజరు అయ్యారు. ఇద్దరూ ప్రైవేటు విద్యార్థులు ఉన్నట్లు



తెలిపారు. కాగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. బాలికల పాఠశాలలో మైనార్టీ పాఠశాలకు చెందిన ఒక విద్యార్థి కి కాలు విరగడంతో అతనికి ప్రత్యేకంగా పరీక్ష రాయడానికి ఏర్పాట్లు చేసినట్లు పరీక్షా కేంద్రం సిఎస్ టి వెంకటప్రసాద్ తెలిపారు. అలాగే న్యూ శాతవాహన హై స్కూల్లో ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థి కి ప్రత్యేక గది కేటాయించినట్లు సిఎస్ అబ్దుల్ రషీద్ తెలిపారు.

## ఎగ్జామ్ సెంటర్ ఎదుట చెత్త నిల్వలు

### దుర్వాసనతో ఇబ్బందులు

### సికింద్రాబాద్‌లో సమస్యలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ప్రారంభం కాగా పలుచోట్ల అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. సికింద్రాబాద్ కీస్ హైస్కూల్ వెనకవైపు ఉన్న సెయింట్ మేరీస్ హైస్కూల్ ఎదుట



చెత్త కుప్పలు పేరుకుపోవడంతో ఎగ్జామ్ సెంటర్ కు వచ్చిన స్టూడెంట్స్, వారి ప్యారెంట్స్ అసౌకర్యానికి గురయ్యారు. చెత్త కుప్పల కారణంగా ఓవైపు ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోగా, మరో వైపు వాహనాల పార్కింగ్ సమస్య ఏర్పడింది. ఓ వైపు చెత్త నిల్వలతో రోడ్డు కుంచించుకుపోడంతో ఆ దారివెంట ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. ఈ కారణంగా జరిగిన ఘర్షణలో ఓ బైకర్ ఆటో డ్రైవర్ పై హెల్మెట్ తో దాడి చేయడంతో తలపగిలి రక్తస్రావమైంది. ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన పరీక్షలు ఇలా గందరగోళం ఏర్పడటంతో స్టూడెంట్స్ డిస్టర్బ్ అయ్యారు. సంబందిత అధికారులు స్పందించి, టెన్త్ పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధం మెరుగుపర్చాలని, ఎగ్జామ్ సెంటర్ల వద్ద పార్కింగ్, ట్రాఫిక్ సమస్యలు లేకుండా ఉండేందుకు పలువురు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్యారెంట్స్ కోరుతున్నారు.



**రాయికల్ గుడేటిరెడ్డి యువజన సంఘం నూతన అధ్యక్షులుగా మామిడి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా సురకంటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సురకంటి రాజారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా నోముల చిన్న రాజేందర్, కోశాధికారిగా నాగులపల్లి జైహింద్ రెడ్డి ఎన్నికయ్యారు.**

## కంటి వెలుగు వైద్య సిబ్బందికి ఘన సన్మానం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 02 (ప్రజామంటలు):** మండలంలోని గాంధీ నగర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కంటి వెలుగు వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్య సిబ్బంది సేవలను గుర్తించి వారిని సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో 1132 మందికి కంటి పరీక్షలు చేసి 286 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందించడం జరిగిందని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో సమయపాలన పాటిస్తూ విధులు



సక్రమంగా నిర్వహిస్తూ సేవలందించిన వైద్య బృందాన్ని సన్మానించడం మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి తులసమ్మ రాజయ్య, ఉప సర్పంచ్ అనపురం శ్రీనివాస్, గ్రామ ఎంపీటీసీ గోపి శర్మ, వార్డు సభ్యులు తాళ్లపల్లి కుమార్, మాదం సుమన్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, కారోబార్ భూమయ్య సిబ్బంది సుశీల వసంత, వైద్య బృందం డా. ఎండి రహమాన్, డా. శ్రీనాథ్, కే ఎల్ ఎన్ స్వామి, శిలగాని రాజ్ కుమార్, పి. సుమతి, రఫత్ ఉన్నిస బేగం, సిహెచ్ భాగ్యలక్ష్మి, సిహెచ్ మౌనిక, కె కల్పన, ఏ భాగ్య, ఎల్. లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇది బలగం సినిమా - ఇది 'మా బలగం'

**రాయికల్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ప్రజలు వినోదం కోసం సినిమాలు చూస్తారు.. చాలా చిత్రాలను చూసిన కొద్దిసేపటికి మళ్ళీ మర్చిపోతారు కానీ బలగం మాత్రం ప్రజల మనసులను తాకింది. బంధాలు, విలువలను గుర్తు చేసింది. బలగం సినిమాను మండలంలోని భూపతిపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద విజేత స్పోర్ట్స్ క్లబ్, అనుపథ యూత్, గ్రామ పంచాయతీ సౌజన్యంతో ఆదివారం సాయంత్రం ప్రదర్శించారు. గ్రామ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ మాట్లాడుతూ....





బలగం సినిమా వల్ల అలనాటి మధుర జ్ఞాపకాలలోకి వెళ్లామని అప్పట్లో బుర్రకథలు, బ్రహ్మంగారి కథలు, గణపతి నవరాత్రుల్లో భాగంగా టీవీలు ఏర్పాటు చేసి భక్తి సినిమాలు ప్రదర్శించామని తెలిపారు. బలగం సినిమా ప్రతి ఒక్కరి గుండెకి చేరిందని కుటుంబంలోని భావోద్వేగాలను, అన్న తమ్ముల వైరం, భార్య భర్తల ప్రేమ, బావ బామ్మర్దిల ఎటకారం,స్నేహితుల మధ్య ఉన్న అనురాగాన్ని దర్శకుడు వేణు బలగం సినిమా ద్వారా తెలిపారని మంచి సినిమాని అందించిన బలగం యూనిట్ కి అభినందనలు తెలిపారు. బలగం సినిమాని చూడడానికి వచ్చిన గ్రామ ప్రజలని బలగం సినిమాలోని దృశ్యాలు కన్నీటిని తెప్పించేలా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, విజేత యూత్, అనుపథ యూత్, నాయకులు, యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు బౌద్ధనగర్ బీ.ఆర్.ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**సికింద్రాబాద్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ఈనెల 5 బుధవారం ఉదయం 11 గంటలకు పార్శీగుట్ట రాఘవ గార్డెన్ లో బౌద్ధనగర్ బీ.ఆర్.ఎస్. కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరేటర్ కంది శైలజ తెలిపారు. డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ పరిశీలకులు డా. దాసోజు శ్రవణ్, సీనియర్ నేతలు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి బౌద్ధనగర్ డివిజన్ బీ.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, పార్టీ ప్రతినిధులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కార్పొరేటర్ కంది శైలజ విజ్ఞప్తి చేశారు.



## మా కాంట్రాక్ట్‌ను పొడిగించండి సారూ.....

**సికింద్రాబాద్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ఇటీవల తమ కాంట్రాక్ట్ పీరియడ్ పూర్తికావడంతో టెర్మినెట్ కాబడిన గాంధీ ఆసుపత్రి కోవిడ్%--%19 పేషంట్ కేర్ సిబ్బంది సోమవారం స్టేట్ హెల్త్ మినిస్టర్ టి.హరీష్రావును కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. తాము 244 మంది 2020 లో కరోనా పాండమిక్ లో కోవిడ్%--%19 పేషంట్ కేర్ ప్రొవైడర్ లుగా గాంధీ ఆసుపత్రిలో నియమితులయ్యామని, అప్పుడు తాము ప్రాణాలు తెగించి డ్యూటీలు చేశామని వారు మంత్రికి గుర్తు చేశారు. కాని ఇప్పుడు కరోనా తగ్గుముఖం పట్టిందన్న సాకుతో తమను అర్ధాంతరంగా విధుల్లో నుంచి తొలగించడంతో 244 కుటుంబాలు రోడ్డున పడ్డామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి త్వరలోనే వేరే మ్యాన్ పవర్ కంపెనీల్లో ఉద్యోగాల్లో పెట్టిస్తామని, ఖాళీలు ఉన్న ఆసుపత్రుల్లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని బాధితులు పేర్కొన్నారు.



# వేధింపులకు గురిచేసే నైజం బీజేపీదే

- ఈడి, సీబీఐలు బిజేపి జేబు సంస్థలు
- ఓ వ్యక్తికి నష్టం చేయాలని కలలో కూడా తలవను
- నీచ, అబద్దాల సంస్కృతి జగిత్యాలకు తేకండి
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ప్రతిపక్ష పార్టీల నాయకులను తన జేబు సంస్థలైన ఈడి, సీబీఐలతో వేధించే నైజం బీజేపికి ఉందని తనపై చేసిన ఆరోపణలు పూర్తి నిరాదారమైనవని ఎదుటి మనిషికి నష్టం చేయాలని కలలోను తలచుకొనని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడారు. బిజెపి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డిపై అక్రమ కేసులు పెట్టించానని తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా ఖండిస్తున్నానన్నారు. తాను ఎదుటి వ్యక్తికి నష్టం చేయాలని ఏనాడు భావించనని తన ఫ్లెక్సీలను కాల్చివేసినా కేసు పెట్టలేదన్నారు. ఇదంతా ఎంపీ అర్వింద్ డైరెక్షన్లో ఆడిన నాటకమన్నారు. వాజ్ పాయ్ కాలం నాటి బిజెపికి నేటి బిజెపికి ఎంతో తేడా ఉందని ఇప్పుడంతా ప్రతిపక్ష పార్టీలను వేధింపులకు గురిచేసే బిజెపి ఉందన్నారు. అత్యున్నత చట్టసభ పార్లమెంట్ సభ్యుడైన అర్వింద్ మాట్లాడే భాష సరిగా లేదని రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తని వారి తండ్రి కూడా ఏనాడు ఇంత నీచంగా మాట్లాడలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి బిజెపి నాయకుడు తిరుపతి రెడ్డి పై నేను రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో కేసులున్నాయని ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు ఉన్నా అప్పటి కాంగ్రెస్ నాయకుల సహకారంతో మరుగున పడిందన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని పోలీసు వాహనంపై ఎక్కి నష్టం చేస్తే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. అలాగే ఒక పోలీసు అధికారి చొక్కా పట్టుకొని నూకేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యిన సంఘటన అందరికి తెలుసన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా తిరుపతిరెడ్డి రాజకీయంగా విభేదిస్తున్నా ఏనాడు పతిట్టించుకోలేదని ఎమ్మెల్యే అన్నారు. పరామర్శకు వచ్చిన అర్వింద్ పక్కన, వెనక ఉన్నోళ్లపై భూకబ్జా, క్రిమినల్ కేసులున్నాయని ఇదే ఆరోపణలు బీజేపీలోకి చేరకముందు మీ పార్టీవాళ్లే ఆరోపించారన్నారు. తనపై ఎలాంటి కేసులు లేవని తన జీవితం తెరిచిన పుస్తకమన్నారు. నేను ఏనాడు పట్టించుకోలేదని పట్టించుకుంటే కొందరైనా జైలుకు పోయేవారన్నారు. తనకు ఎప్పుడు అలాంటి ఆలోచనలు రావని తనపై చేసిన ఆరోపణలన్ని నిరాదారమని తీవ్రంగా ఖండిస్తున్నానని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల కు వచ్చిన ఎంపీ అర్వింద్ తాను జగిత్యాల జిల్లా కు చేసిన అభివృద్ధి ఏందో చెప్పడం మానేసి అనవసర నీచ, అబద్ధపు రాజకీయాలకు తెరలేపడం సరికాదన్నారు. జనవరి 26 నే అర్వింద్ డైరెక్షన్ లో ఆడిన నాటకాన్ని జగిత్యాల ప్రజలు గమనించారని ఎమ్మెల్యే చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న కేంద్రంలోని బిజెపి పార్టీపై సీఎం కేసీఆర్ చేస్తున్న విమర్శలతో



పాలుపోక బిజెపి ప్రభుత్వం కవితక్కపై అక్రమ కేసులు పెట్టి ఈడితో వేధింపులకు గురిచేస్తోదని ఎమ్మెల్యే అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ఆలోచనగా పనిచేస్తున్నదని ఇలాగే బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకుల ఆలోచన ఉంటుందని, సంక్షేమ ఫలాలు అందరికి అందాలని శాంతియుత వాతావరణం అన్నిచోట్ల ఉండాలని కోరుకుంటామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. దయతో జగిత్యాల బిజెపి నాయకులను కోరుకుంటున్నానని ఇంతవరకు ఇక్కడ లేని నీచ అబద్ధపు సంస్కృతిని జగిత్యాలలో ప్రవేశపెట్టోదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గట్టు సతీష్, దావ సురేష్, బాల ముకుందం, బాలే శంకర్, అడువాల లక్ష్మణ్, కూతురు శేఖర్ తోపాటు పలువురు ఉన్నారు.

# బిజెపి ఢిల్లీ గద్దె దిగే వరకు సిపిఐ పోరాటం ఆగదు

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నదని, బీజేపీని గద్దె దించే వరకు పోరాటం చేస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అన్నారు. విభజన హామీలు అమలు చేయాలనీ సిపిఐ ఆధ్వర్యంలో బయ్యారం నుండి చేపట్టిన ప్రజాపోరు యాత్ర సోమవారం జనగామకు చేరుకుంది. వడ్లకొండ క్రాస్ రోడ్డు వద్ద భారీ స్వాగతం పలికారు. అక్కడి నుండి పాదయాత్రగా ప్రెస్టన్ గ్రౌండ్ చేరుకున్నారు. వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మాజీ ఎమ్మెల్యే సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి అధ్యక్షత వహించగా వెంకట్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాన మంత్రి మోడీ దేశ సంపద ను కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టరన్నారు. అదాని ఆస్తులు ఒక్కసారి పెరగడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. అదాని ఆస్తుల గురుంచి మాట్లాడేందు కమిటీ ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగం సంస్థలను అప్పనంగా అమ్మేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం పై గారవం లేదన్నారు. మతోన్మాదం తో మణుధర్మ చొప్పిస్తుందన్నారు. వీటిపైన ప్రశ్నించన వారి గొంతు నొక్కుతుందన్నారు. వర్వరరావు, సాయిబాబా లాంటి వారిని జైల్లో పెట్టినప్పుడే అర్థం అయిందన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలకు పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరల పెంపే ఉదాహరణ అన్నారు. ఇక బీజేపీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు అన్నారు. విభజన హామీలను ఎందుకు తుంగలో తొక్కరాని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజిపేట కోచ్ ప్యాకేట్రీ, గిరిజన యూనివర్సిటీ వంటి వంటి హామీలు ఎందుకు అమలు చేయలేదన్నారు. నీటి ప్రాజెక్టులకు జాతీయ హోదా మరిచి పోయారని మండిపడ్డారు. వీటిపై కిషన్ రెడ్డి బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. సిపిఐ ప్రజల కోసమే పోరాటాలు చేస్తుందాన్నారు. బయ్యారం ఉక్కు ను వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన అల్లుడికి లీజుకు ఇస్తే అడ్డుకుంది సిపిఐ అన్నారు. దీని వలన వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయాన్నారు. ఎప్పటికైనా విభజన హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గుడిసెలు వేసుకున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలోను నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గుడిసెలు వేసుకున్న వారికీ ఇండ్లు కట్టిస్తామని తనతో స్వయంగా చెప్పారన్నారు. ఎప్పటికైనా ఇవ్వాలని, సొంత జాగా ఉన్న వారికీ 5లక్షలు ఇవ్వాలని



డిమాండ్ చేస్తారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయాలనే డిమాండ్ తోనే పోరుయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. 36 మండలాల్లో పర్యటించి లక్ష మందిని కలిశామన్నారు. ఎర్రటి ఎండను లెక్క చేయకుండా ఈ యాత్ర సాగుతుంది అన్నారు. తెలంగాణ ఏర్పాటు సందర్భంగా అనేక హామీలు ఇచ్చారన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కోచ్ ప్యాకెర్టీ, గిరిజన యూనివర్సిటీ ముఖ్యమైనవి అన్నారు. వాటిని సాదించాలనే లక్ష్యం తోనే పోరుయాత్ర చేయడం జరుగుతుందన్నారు. 9 ఏండ్లు గా మోసం చేసిన బీజేపీ ఇంకా నమ్మిస్తే ప్రజలు ఊరుకోరన్నారు. ఇప్పటి అయినా విభజన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నెల 5 హన్మకొండ లో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సందర్భంగా కళాకారుల ఆటపాటాలు అలరించాయి. రెడ్ షర్ట్ వాలింటర్స్ తో జనగామ ఎరుపెక్కింది. ఈ కార్యక్రమంలో కొరిమి రాజ్ కుమార్, కర్రె భిక్షపతి, తమ్మెర విశ్వేశ్వరరావు, పంజాల రమేష్, ఎన్. జ్యోతి, పాతూరి సుగుణమ్మ, ఎస్.కె. బాష్మియా, ఆది సాయన్న, మంద సదాలక్ష్మి ఆకుల శ్రీనివాస్, చొప్పరి సోమయ్య పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ నియోజకవర్గ ఎన్నికలు

**కోరుట్ల ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, కోరుట్ల నియోజకవర్గ ఎన్నికలు రాష్ట్ర అధ్యక్షుడు కట్కూరి మల్లేష్, జిల్లా అధ్యక్షుడు దాసం కిషన్, జనరల్ సెక్రెటరీ మల్యాల సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షుడు బూరం సంజీవ్ ల ఆధ్వర్యంలో కోరుట్ల కావేరి గార్డెన్ లో నిర్వహించారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షుడిగా బలిజ సంతోష్ కుమార్ (సూర్య దినపత్రిక), ప్రధాన కార్యదర్శిగా పింజరి శివకుమార్ (ప్రజా జ్యోతి దినపత్రిక ) ఉపాధ్యక్షులుగా బొల్లం రాజు (తెలంగాణ క్రాంతి దినపత్రిక), ఎన్నం రాజశేఖర్ (ప్రజా జ్యోతి దినపత్రిక), సహాయ కార్యదర్శులుగా ఊడుగుల గంగాధర్ (జనం సాక్షి దినపత్రిక), అల్లం రాజేష్ (మెట్రో ఈవినింగ్ దినపత్రిక) కోశాధికారిగా ఇంద్రాల హరీష్ (ప్రజాపాలన దినపత్రిక), ఆర్గనైజింగ్ సెక్రటరీ తరి రాజశేఖర్ (విజన్ ఆంధ్ర దినపత్రిక), గౌరవ అధ్యక్షుడుగా గోరుమంతల నారాయణ (సూర్య దినపత్రిక), గౌరవ సలహాదారుగా మిడిదొడ్డి మల్లేష్ ( మన తెలంగాణ... దినపత్రిక), కార్యవర్గ సభ్యులుగా గూడపాటి దుర్గాప్రసాద్, బాణాల శ్రీధర్, బాణావత్ శ్రీనివాస్ నాయక్, అజ్మీర



గంగాధర్ నాయక్, ఇటిక్యాల నరేష్, సభావత్ మల్లేష్, చట్ పల్లి లక్ష్మణ్, పింజరి రజినీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

# బుగ్గారంలో విజయవంతమైన కంటి వెలుగు

- 3167 మందికి పరీక్షలు, 345 మందికి అద్దాలు అందజేత
- 556 మందికి అద్దాలు ఆర్డర్
- అదనపు కలెక్టర్ మంద మకరందం సందర్శన

**బుగ్గారం ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గత 16 రోజులుగా కొనసాగిన ఈ కంటి వెలుగులో వయస్సు 18 ఏండ్ల పైబడిన గ్రామ జనాభా 4509 కి గాను 3156 మందికి కంటి వెలుగు పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా 3,167 మందికి నిర్వహించి టార్గెట్ ను అధిగమించారు. ఈ కార్యక్రమాన్ని మధ్య - మధ్యలో జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ మంద మకరందం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుప్పాల శ్రీధర్, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ లు తనిఖీలు చేసి పర్యవేక్షించారు. వైద్యులకు తగు సూచనలు చేసి, ప్రజలకు సరైన సేవలు అందించి ప్రజా మన్ననలు పొందాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరెళ్ల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, కంటి వెలుగు (సూపర్వైజర్ )హెల్త్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఎ. రాజేశం, డీఈఓ శ్రీనివాస్, ఆప్తమిస్ట్ అమీర్, హుస్సేన్,



ఏఎన్ఎంలు షమీమ్ సుల్తానా, శైలజ, శ్రీలత సునీత, లత, జయసుధ, ఆశా కార్యకర్తలు లేహ, వాణి, సత్యమ్మ, లావణ్య సిబ్బంది పాల్గొని సేవలు అందించారు.

## మానవత్వాన్ని చాటుతున్న సామాజిక సేవకులు మహమ్మద్ యాకుబ్ పాషా

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** బస్తీ సే లేకే గావ్ తక్ కిద్మత్ అనే నినాదంతో హం సాత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో జనగామ మండలం షామీర్ పేట గ్రామంలో పేదరికంతో జీవనం సాగిస్తున్న ఎండి చోటే మియా అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ అన్వర్ లకు నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను అందించారు. అలాగే దాతలు ముందుకు వచ్చి వీరిని ఆదుకోవాలని పిలుపునిచ్చారు. పవిత్ర రంజాన్ మాసంలో పేదరికంలో ఉన్న ప్రతి ముస్లిం కుటుంబాన్ని



ఆదుకోవాలని, అందరూ సుఖశాంతులతో ప్రశాంతమైన వాతావరణంలో ఉపవాస దీక్షలు కొనసాగిస్తూ ఈ రంజాన్ పండుగ జరుపుకోవాలని మైనార్టీ నాయకులు, సామాజిక సేవకులు మహమ్మద్ యాకుబ్ పాషా కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హమీద్, రోహిత్, అబ్దుల్ రహీం, శామీర్పేట మజీద్ సదర్ మహమ్మద్ అఫ్జల్, అన్వర్, అన్వర్ హుస్సేన్, మహమ్మద్ పాషా మరియు షామీర్పేట మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణా సాయుధ పోరాటానికి స్ఫూర్తి దొడ్డి కొమురయ్య

**హనుమకొండ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య తాటికొండ రమేష్, దొడ్డి కొమురయ్య జయంతి 96 వ జయంతి సందర్భంగా దొడ్డ కొమురయ్య కు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.... ప్రపంచ ఉద్యమ చరిత్ర లో తెలంగాణా ఉద్యమానికి ఒక ప్రత్యేక స్థానం





ఉంది అన్నారు. దోపిడీ పై, పెత్తందారి వ్యవస్థ పై విముక్తి కోసం తిరగబడిన వ్యక్తీ అన్నారు. నేటి విద్యార్థులు ఆయనను స్పూర్తి గా తీస్కోవాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాస రావు మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య స్వేఛ్ఛ కోసం చేసిన ఉద్యమంలో అసువులు బాసారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కాగా ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజ్ వల్లాల వందన సమర్పణ గావించారు.

## పోస్ట్ ఆఫీస్‌ల్లో పొదుపులపై పెరిగిన వడ్డీ రేట్లు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 02 (ప్రజామంటలు):** తపాల శాఖలో ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్ల సవరణలో భాగంగా 2023- 24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం వడ్డీరేట్లను గణనీయంగా చిన్న మొత్తాల పొదుపులపై వడ్డీ రేట్లు పెంచినట్లు వంగర సబ్ పోస్ట్ మాస్టర్ జక్కు రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవింగ్ ఖాతాలో 4 శాతం వడ్డీ రేటు, నెలసరి పొదుపు ఖాతాలో 6.2% వడ్డీ రేటు, అనగా నెలకు 1000/- చొప్పున 5 సం.లు చెల్లించినట్లయితే రూ.లు 70,432 మెచ్యూరిటీ నగదు, కేంద్ర ప్రభుత్వం బాలికా సంరక్షణ కోసం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి ఖాతాలో 8 శాతం వడ్డీ రేటు, నెలసరి వడ్డీ పథకంలో 7.4% వడ్డీ రేటు అనగా ఒక లక్ష రూ.లు డిపాజిట్ చేస్తే నెలకు 616/- రూ.లు వడ్డీ చొప్పున, కిసాన్ వికాస పత్ర (డబుల్ పథకం) 7.5% వడ్డీ రేటుతో ఎంత డిపాజిట్ చేసినచో 9 సం.ల 7 నెలల వ్యవధిలో రెట్టింపు డిపాజిట్ లభిస్తుందని అన్నారు. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వం నూతనంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం బడ్జెట్లో ప్రవేశపెట్టిన మహిళ సమ్మన్ నిధిలో భాగంగా తపాల శాఖ మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ ని ప్రవేశపెట్టింది. ఇందులో 7.5% వడ్డీ రేటుతో ఒక లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తే 2 సం.లకు రూ.లు 1,16,022/- ల మెచ్యూరిటీ నగదు లభిస్తుందని తెలిపారు. పై పథకాలతో సదవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలిపారు.

## డీ.జే.ఎఫ్. ఉత్తమ జర్నలిస్టుగా మినుకురి లక్ష్మారెడ్డి

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** 2022-23 సంవత్సరం డీ.జే.ఎఫ్ ఉత్తమ జర్నలిస్టుగా జనగామ జిల్లా కొన్నె కు చెందిన మినుకురి లక్ష్మారెడ్డి జర్నలిస్ట్‌గా చేసిన సేవలకు గాను ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును అందుకున్నారు. ఈ మేరకు హైదరా బాద్ లోని నాగోల్ అనం తుల ధర్మా రెడ్డి గార్డెన్స్ లో డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డీ.జే. ఎఫ్. ఆధ్వర్యం లో రెండో జర్న లిస్టుల జాతీయ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టులకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు. అనంతరం డీ.జే.ఎఫ్ డైరీ ఆవిష్కరణ, జర్నలిస్ట్ లకు ఇన్సూరెన్స్ పత్రాలను, ఉత్తమ జర్నలిస్టు అవార్డు లను డీ.జే.ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పి.విశ్వనాథ్, సంజీవ రెడ్డి, ఎక్నాథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల మల్లారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, డీజేఎఫ్ దేశ నలుమూలల నుండి భారీ సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.





**మారపాక అనిల్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో 25 కిలోల బియ్యం, అరటి పండ్లు పంపిణీ. పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రతినిధులు నల్ల వినోద్, గని గోల్డ్ బింగి నరసింహులు.**

### కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డికి వరల్డ్ రికార్డు సాహితీ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**చిగురుమామిడి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, గాయకుడు కల్వల రాజశేఖర్ రెడ్డి కి తిరుపతిలో జరుగుతున్న 48 గంటల వరల్డ్ రికార్డు సాహితీ బ్రహ్మోత్సవాలకు.ఐస్ ఆర్ ఓ గుర్తింపు పొందిన శ్రీశ్రీ కళావేదిక వారు ఆహ్వాన పత్రికను పంపించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ సన్నిల్ల వెంకటేశ్ మా గ్రామ కవికి ప్రఖ్యాత సంస్థ ద్వారా ఆహ్వానం అందడం చాలా సంతోష దాయకం అని కొనియాడారు.శ్రీశ్రీ కళా వేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, కొల్లి రమాపతి కి,కట్ల భాగ్యలక్ష్మి కి ధన్యవాదాలు తెలిపారు. రాజశేఖర్ కి ఉప సర్పంచ్ అన్నాడి మల్లిఖార్జున్ రెడ్డి, మండల ప్రాదేశిక సభ్యులు కోమటిరెడ్డి చంద్రకళ రాంగోపాల్ రెడ్డి, కార్యదర్శి, నాయకులు కల్వల రాజేశ్వర్ రెడ్డి, కల్వల సంపత్ రెడ్డి, వడ్లకొండ నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, శంభురెడ్డి, రవిందర్ రెడ్డి, గట్టు సంపత్, దేవునుగూరి సదానందం, బత్తిని రాజు, బొమ్మగాని మధు, నరాల రాజయ్య, జెల్ల కుమార్, మంద చంద్రయ్య, దేవునుగూరి రాజ్ కుమార్, గందె రమేశ్, మంద శ్రీనివాస్ తదీతరులు పాల్గొని కల్వల రాజశేఖర్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.



## హెచ్ఆర్సి చైర్మన్, ఆర్టీఐ కమీషన్‌లను నియమింప జేయండి

### రాష్ట్ర గవర్నర్ కు ఎన్ హెచ్ ఆర్ సి సంస్థ విజ్ఞప్తి

**జగిత్యాల ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** పదవీ విరమణలతో ఖాళీ అయిన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్, రాష్ట్ర సమాచార హక్కు కమీషన్ లను వెంటనే నియమించాలని జాతీయ మానవ హక్కుల మండలి (స్వచ్ఛంద సంస్థ) రాష్ట్ర గవర్నర్ కు విజ్ఞప్తి చేసింది. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, సమాచార హక్కు కమిషన్ లలోని చైర్మన్ లతో పాటు సభ్యులందరూ పదవీ విరమణ పొందడం వల్ల పైన పేర్కొన్న రెండు కమీషన్‌లు పూర్తిగా ఖాళీ ఏర్పడ్డాయని జాతీయ మానవ హక్కుల మండలి (స్వచ్ఛంద సంస్థ) రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు, సౌత్ జోన్ అధ్యక్షులు పి.గెల్వయ్య లు లిఖితపూర్వకంగా రాష్ట్ర గవర్నర్ కు విన్నవించారు. రాజ్యాంగ సంస్థలు అయిన ఈ రెండు కమీషన్ ల ఖాళీ వలన తెలంగాణ ప్రజలకు, నిరుపేదలకు, సామాన్యులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. గత కొంత కాలంగా రాష్ట్ర ప్రజలు, హక్కుల నేతలు, ఉద్యమకారులు తీవ్ర కష్టాలు – నష్టాలు, అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ రెండు కమీషన్లలో ఇప్పటికే వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. నెలల తరబడి కొత్త కమీషన్ల నియామకం జరగకపోవడం విచారకరం, బాధాకరం అని పేర్కొన్నారు. సామాన్యులకు ఇది తీరని లోటు అని, పేద, సామాన్య ప్రజలకు తక్షణ న్యాయం అందించేందుకు ఈ రెండు కమిషన్ల నియామకం చాలా అవసరం అని సూచించారు. వెంటనే ఈ రెండు కమీషన్లను నియమించి రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వారు రాష్ట్ర గవర్నర్ ను కోరారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కూడా విజ్ఞప్తి చేసినట్లు వారు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి నూతన కార్యవర్గం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 02 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ముల్కనూర్ ఎస్ఆర్కే స్కూల్లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు చార్టర్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు.



క్లబ్ ప్రెసిడెంట్ గా ఉప్పుల ప్రవీణ్ కుమార్, సెక్రటరీగా మోర కుమార్, ట్రెజరర్ గా కదారి రమేష్, మెంబర్షిప్ చైర్ పర్సన్ గా మాచర్ల కుమారస్వామి గౌడ్ ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా భూపతి విజయ్ కుమార్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా గుడికందుల కిషోర్, సంయుక్త కార్యదర్శిగా కాలేరు వెంకన్న ఎన్నికయ్యారని తెలిపారు. క్లబ్ అడ్వైజర్లుగా మద్ది మురళి, వంగ కన్నయ్య, క్లబ్ మార్కెటింగ్ కమ్యూనికేషన్ చైర్ పర్సన్ గా ఉడుత శ్రీనాథ్, సర్వీస్ చైర్ పర్సన్ లుగా చెప్యాల గోపాల్ రెడ్డి, బత్తిని కొమురెల్లి, ఎల్ సి ఐ ఎఫ్ కో–ఆర్డినేటర్లుగా ఊసకోయిల కిషన్, డా. బిక్షపతి, పిఆర్వోగా సంగ శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన లయన్ సభ్యులు మాట్లాడుతూ, పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా, గ్రామీణ ప్రాంతంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భీమదేవరపల్లి తరపున మెరుగైన సేవలు అందించుటకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

## జగిత్యాల రోడ్ల విస్తరణకు మధ్యే వాదమే శరణ్యమా?

**జగిత్యాల ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రం అయిన తర్వాత పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని జగిత్యాల బల్దియా పాత మాస్టర్ ప్లాన్ బూజు దులిపి రోడ్ల విస్తరణకు శ్రీకారం చుట్టింది. కాగా గత కొంతకాలంగా రోడ్ల విస్తరణ కేవలము ఎన్నికల నినాదంగా మాత్రమే పనిచేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జగిత్యాల జిల్లా కేంద్రం గా రూపుదిద్దుకోవడంతో తిరిగి మళ్లీ రోడ్ల విస్తరణ నినాదం ఊపందుకుంది. శాసనసభ్యులు సంజయ్ కుమార్ చొరవతో గుడ్డిలో మెల్లలా పాము



చావకుండా కట్టె విరగకుండా యావర్ రోడ్డు ప్రభుత్వ స్థలాల వద్ద విస్తరణ చేపట్టడం జరిగింది. దీంతో కొంతలో కొంత రోడ్డు విస్తరణ జరిగినట్లయినది. ఇదిలా ఉండగా టవర్ సర్కిల్ ప్రాంతం తో పాటు యావర్ రోడ్డుప్రాంతాల్లో ప్రైవేటు ఆస్తులు ఉండడంతో రోడ్డు విస్తరణ కు బ్రేక్ పడింది. దీనిపైన విపక్ష నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని పలుమార్లు అధికార పక్షం కు చెందిన వారు సైతం దీటుగా జవాబు ఇస్తూ తాము కొంతలో కొంత నైనా రోడ్డు విస్తరణ చేపట్టగలిగామని మీ హయాంలో కనీసం ఇంతైనా పని చేశారా? అని అధికారపక్షం ప్రతిపక్ష నాయకులపై ధ్వజమెత్తింది. అంతేకాకుండా పలుమార్లు మీడియా ముందు అధికార ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు ప్రశ్నలు సంధించుకున్నారు. ఇదిలా ఉండగా బల్దియా పక్షాన గొల్లపల్లి రోడ్డు పక్కన చిరు వ్యాపారుల కోసం బల్దియా ఓల్డ్ హై స్కూల్ ఖాళీ స్థలంలో 16 లక్షలతో రేకులతో షాపులు నిర్మించి పాత చిరు వ్యాపారులకు 31 మందికి అప్పట్లోనే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డ్రా నిర్వహించి దుకాణాలు కేటాయించారు. ఇతర ప్రాంతంలో షాపులు కోల్పోయిన ఐదుగురికి ఓల్డ్ హైస్కూల్లో నిర్మించిన షాపులలో కేటాయించడం జరిగింది. అయినప్పటికీ ఇంకా చిరు వ్యాపారులు మిగిలి ఉండడంతో వారి కోసం ధర్మపురి రోడ్డులో మరికొన్ని షాపులు నిర్మిస్తామని బల్దియా చైర్మన్ గోలి శ్రీనివాస్ తెలియజేశారు.

## పోషణ అభియాన్, పోషణ పక్వాడ ముగింపు

**చొప్పదండి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పోషణ అభియాన్, పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమం ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయం మండల ప్రజా పరిషత్, అధ్యక్షులు, చిలుక రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై అంగన్వాడి టీచర్ల ద్వారా మగవారు చేసిన వివిధ రకాల తృణధాన్యాల వంటలను వాటి ఉపయోగాలను వీక్షించే కార్యక్రమాన్ని



ప్రారంభించినారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వారి వారి సెంటర్లలో చిరుధాన్యాలతో మగవారు తయారుచేసిన వివిధ రకాలైన వంటలను రుచి చూసి, తయారుచేసినవారి, అంగన్వాడి టీచర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీమతి స్వరూప ఎంపీడీవో, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తిరుపాల్ సింగ్, మండల కార్యాలయ సిబ్బంది, మెప్మా ఎడియం మానస, అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు, రిసోర్స్ పర్సన్ లు, ఈజీఎస్ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** జిల్లా టిఎన్ జి.ఒ. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్ సారథ్యంలో జనగామ జిల్లా పట్టణ తాలుకా యూనియన్ టేబుల్ క్యాలెండర్ తెలంగాణ ఉద్యోగుల ఆశాజ్యోతి రాష్ట్ర అధ్యక్షులు ఉద్యోగుల జెఎసి చైర్మన్ మామిళ్ల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ ఆవిష్కరణ చేశారు. పాల్గొన్న రాష్ట్ర అసోసియేషన్



అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రాజేష్, కోశాధికారి ఆఫిజు, ఉపాధ్యక్షులు సంపత్, ఉప్పలయ్య, జిల్లా ఈ సి మెంబర్ నాగార్జున పట్టణ ఉపాధ్యక్షులు జయ.

## భారతదేశంలో తలసేమియా నిర్మూలనపై తలసేమియా సికిల్ సెల్ సొసైటీ కృషి

**హైదరాబాద్ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ప్రతినిధి చంద్రకాంత్ అగర్వాల్, సొసైటీ ప్రెసిడెంట్, చీఫ్ ప్యాట్రన్ శ్రీ నరేష్ రాఠి, బోర్డు సభ్యుడు మనోజ్ రూపానీ నేతృత్వంలో హైదరాబాద్‌లో చీఫ్ ఇమామ్‌ను కలుసుకుని తలసేమియా, సికిల్ గురించి తెలియజేశారు. హైదరాబాద్ సొసైటీ తలసేమియా రోగులకు సేవలందిస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద సొసైటీ. తలసేమియా రోగులకు సంప్రదింపులు, రక్తమార్పిడి, మందులు, పరీక్షలు %ది% పరిశోధనలతో సహా అన్ని సేవలు ఉచితంగా అందించబడతాయి %ది% అంతిమంగా ఏకైక శాశ్వత నివారణ బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్ అని వారు ఇమామ్ చీఫ్‌కి తెలియజేశారు. తలసేమియా పిల్లలకు సేవ చేయడంలో సమాజం చేస్తున్న కృషి మరియు దాదాపు ఈ ప్రాణాంతక జన్యు రక్త రుగ్మత నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలు తెలియజేశారు. గౌరవనీయులైన చీఫ్ ఇమామ్, డా. ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి తన కృషికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు మరియు శాంతి సామరస్యానికి ఆయన చేసిన కృషికి జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్నారు. ఆల్ ఇండియా ఇమామ్ ఆర్గనైజేషన్ యొక్క గౌరవనీయమైన డాక్టర్. ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసి చీఫ్ ఇమామ్ రెండు వందల పది మిలియన్ల భారతీయ ముస్లింలకు మతపరమైన మరియు ఆధ్యాత్మిక మార్గదర్శిగా ఉన్న అర మిలియన్ల ఇమామ్‌ల వాయిస్. ఏ ఐ ఐ ఓ జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో ఆ సామర్థ్యం మరియు పాత్రలో గుర్తింపు పొందింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఇమామ్ సంస్థ మరియు అన్ని రంగాలకు చెందిన ప్రముఖ జాతీయ మరియు ప్రపంచ సంస్థలు దీని సేవలను ఉపయోగించుకునేలా ప్రత్యేకంగా ఉంచబడింది. తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ప్రెసిడెంట్, చంద్రకాంత్ అగర్వాల్ సమావేశం గురించి మాట్లాడుతూ "డాక్టర్ ఇమామ్ ఉమర్ అహ్మద్ ఇల్యాసితో సమావేశం కావడం మాకు చాలా ఆనందంగా ఉంది. రాష్ట్రంలో అలాగే దేశంలో తలసేమియా నిర్మూలనకు తీసుకోవాల్సిన అన్ని చర్యల గురించి మాట్లాడాము.



ఒక వ్యక్తి తలసేమియా రోగికి సొసైటీ అందించే సేవల గురించి కూడా మేము ఇమామ్ చీఫ్‌కి వివరించాము. మా సేవలకు ఆయన ఎంతో ముగ్ధులయ్యారు మరియు రాష్ట్రంలో తలసేమియా నిర్మూలనకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తలసేమియా నిర్మూలనకు మొదటి దశగా మొదటి త్రైమాసికంలో గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం హెచ్బీఏ2 తప్పనిసరి చేస్తూ బిల్లును ఆమోదించడానికి ప్రయత్నిస్తానని కూడా అతను చెప్పాడు." తలసేమియా వ్యాధిని శాశ్వతంగా నిర్మూలించవచ్చు. ఒక బిల్లును ప్రభుత్వం ఆమోదించినట్లయితే. గర్భం యొక్క మొదటి త్రైమాసికంలో ఉన్న గర్భిణీ స్త్రీలందరికీ ఒక సాధారణ పరీక్ష, (హెచ్బీఏ 2) తప్పనిసరి చేయడం ద్వారా.

## భాగవత శ్రవణంతో మోక్షం

● బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి

**కోరుట్ల ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** స్థానిక వాసవీ కళ్యాణ భవనంలో శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచన జ్ఞానయజ్ఞం అట్టహాసంగా ప్రారంభించారు. మొదటగా శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం నుండి మేళతాళాలు, మంగళహారతులతో భాగవత గ్రంథాన్ని, ప్రవచకులు బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రిని అందంగా అలంకరించిన ఓపెన్ టాప్ వాహనంపై ఊరేగింపుగా వాసవీ కళ్యాణ భవనముకు పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తీసుకవెల్లారు. అక్కడ స్వస్తి పుణ్యాహవచనం,కళష స్థాపన, శ్రీకృష్ణ భగవానునికి పూజలు పట్టణ పురోహితులు శ్రీ పాలెపు రామక్రిష్ణ శర్మ నిర్వహించిన అనంతరం



ఉదయం పూట భాగవత ప్రవచనాన్ని పురాణ ప్రవర,ప్రవచన నిధి భిరుదాంకితులు, శ్రీ శృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు, స్వధర్మ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రారంభించారు. నవవిధ భక్తి మార్గాలలో కలియుగంలో శ్రవన భక్తి చాల సులభతరమైనదని, శ్రీమద్భాగవత కథా శ్రవణం తో ముక్తి పొందినవారు ఎందరో ఉన్నారని కేవలం ఏడురోజులు భాగవత కథా శ్రవణం తో పరీక్షిత్తు ముక్తిని పొందాడని తెలిపారు. ప్రతీ హిందువు భారత, భాగవత, రామాయణాది గ్రంథాల సారాన్ని శ్రవణం చేయడం ద్వారా హిందూ ధర్మాన్ని గురించి అర్థం చేసుకుని మన విధర్మీయులు చేసే కువిమర్శలకు ధీటుగా జవాబు చెప్పే విదంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కొత్త సుధీర్ మాట్లాడుతూ ఈ బృహత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమం 10వ తేదీ, సోమవారం వరకు ప్రతీరోజు ఉదయం 9 గం.ల నుండి 12 వరకు మరియు సాయంత్రం 5 నుండి 7 గం.ల వరకు రెండు పూటలా కొనసాగుతుందనీ అరుదుగా లభించే ఇటువంటి సదవకాశాన్ని జిజ్ఞాస కలిగిన ప్రతీ ఇక్కరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు కొత్త సురేష్ , భాగవత సప్తాహ నిర్వహణ కమిటీ సభ్యులు నీలి కాశీనాథ్, మంచాల జగన్,,చిద్రాల నారాయణ,పడిగెల శ్రీనివాస్, ఎలిమిల్ల రాంనారాయణ, మేడి కిషన్, పొద్దుటూరి జలంధర్, నేతి శ్రీనివాస్, బండారి రాజేశ్వర్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు పక్షపాతి

● ప్రభుత్వరంగ సంస్థలు అమ్ముతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం..

● పసుపు రైతులకు కనీస మద్దతు ధర లేదు

● పసుపు బోర్డు తీసుకొని వస్తానని గెలిచి రైతులను మోసం చేసిన ఎంపీ అరవింద్

జగిత్యాల ఏప్రిల్ 03 (ప్రజామంటలు): బీజేపీ నాయకులు అవినీతి పాల్పడలేదా? వాళ్ళ నాయకులే భూ కబ్జాలకు పాల్పడిన వీడియోలు బయట పెట్టారు అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఉన్నారు. సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... మీ పక్కన ఉన్న బీజేపీ నాయకులపై వాళ్ళ కుటుంబ సభ్యులు క్రిమినల్ కేసులు పెట్టారు గుర్తుందా అని ప్రశ్నించారు. మొన్నటి వరకు మా వెంట ఉండి ఈనాడు మీ వెంట ఉన్నారు. నేను కేసులు పెట్టి ఉంటే జైలుకు వెళ్లి ఉండే వాళ్ళు నేను ఏనాడు అలా చేయలేదు. బీజేపీ నాయకులు అసత్య ప్రచారాలు, నిరాధార ఆరోపణలు చేయడం ఖండిస్తున్నా మన్నారు. నేను రాజకీయలకు రాక ముందు నుండే పన్నాల తిరుపతి రెడ్డిపై ఎస్సి, ఎస్టీ కేసులు ఉన్నాయి. ప్రభుత్వ వాహనాలపై నృత్యం చేయడం, అతి ప్రవర్తన తోనే అధికారులు కేసులు నమోదు చేశారు. తిరుపతి రెడ్డి పోలీసు అధికారుల గల్లా పట్టడం, నెట్టి వేయడంతో విధులకు ఆటకం కలిగించటంతో పోలీసులు అరెస్ట్ చేశారు. అందులో నా ప్రమేయం ఉంది అంటూ ఎంపీ అరవింద్ ఆరోపణలు చేయడం మీ విజ్ఞత కు వదిలేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుపతి రెడ్డి పై గతంలో నుండి చాల కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయనపై ఉన్న కేసులు కొత్తవి కాదని గతం నుండే ఉన్నవని తెలిపారు. ధర్మపురి అరవింద్ అక్కడ డైరెక్షన్లో చేస్తే ఇక్కడ యాక్షన్ చేస్తున్న



బీజేపీ నాయకులు అన్నారు. డి. శ్రీనివాస్ సీనియర్ నాయకులు మీ నాన్న ఇలా పిచ్చి పిచ్చి మాట్లాడటం ఎప్పుడు చూడలేదు. పన్నాల తిరుపతి రెడ్డి చట్టవిరుద్ధంగా వ్యవహరించి మా మాజీ పార్లమెంటు సభ్యురాలును మరియు ఎమ్మెల్యేను బాధ్యులను చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. అనవసరంగా పసలేని ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట పట్టణ, మండల అధ్యక్షులు గట్టు సతీష్, బాల ముకుందం, నాయకులు బాలే శంకర్, దావ సురేష్, సింగ రావు, ఆనంద్ రావు, ధుమాల రాజ్ కుమార్, గొడిసెల గంగాధర్, కూతురు శేఖర్, చాంద్ పాషా, పాల్గొన్నారు.

## మాదిగలకు ఇచ్చిన మాటకు బిజెపి కట్టుబడాలి

**జనగామ ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** మేము అధికారంలోకి వస్తే వందరోజుల్లో వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి 9 ఏండ్లు గడుస్తున్నా పరిష్కారం చూపెట్టకుండా నిర్లక్ష్యం చేయడం, ఎన్నో వివాదాస్పద బిల్లులను పార్లమెంట్ ద్వారా ఆమోదింపజేసుకుంటూ అందరూ అనుకూలంగా ఉండి పైసా కూడా భారం పడని న్యాయమైన సమస్య పరిష్కారం విషయంలో జాప్యం చేయడం నమ్మిన ప్రజల్ని నట్టేట ముంచడమేనని, ఎస్సీ వర్గీకరణ చేస్తారో, చరిత్రకు ఎక్కుతారో బిజెపి తేల్చుకోవాలని ఎం.ఎస్. ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణపై బిజెపి చేస్తున్న జాప్యాన్ని, మోసాన్ని నిరసిస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ ఎంఎస్ఎఫ్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయం ఎదుట నిరసన మహాధర్నాను చేపట్టి ఆందోళన నిర్వహించారు. కార్యాలయం వద్దకు నిరసన ర్యాలీగా వచ్చి పెద్ద సంఖ్యలో కార్యాలయం ఎదుట బైఠాయించి ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ మహాధర్నా నిర్వహించిన అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు శివరాజ్ యాదవ్, సౌడ రమేష్ కు ప్రతినిధి బృందానికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జనగామ జిల్లా నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, సందెన రవీందర్ మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, నలిమెల నాగరాజు మాదిగ, కొంపెల్లి అంబేద్కర్ మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, దర్శనాల రవి మాదిగ, సుంచు సురేందర్ మాదిగ, తాల్లపల్లి ఎల్లయ్య మాదిగ, అల్వాల అనిల్ కుమార్ మాదిగ, రడపాక ఆదాము మాదిగ, నల్ల అంజయ్య మాదిగ, అంతగల్లా



మధు మాదిగ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కో కన్వీనర్లు ఇనుముల అనిల్ మాదిగ, బోట్ల మహేష్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు బిర్రు నగేష్, గద్దం సోమరాజు, గద్దం అంజయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పాలమాకుల శ్రవణ్ మాదిగ, కదారి శ్రీకాంత్ మాదిగ, కదారి విక్రమ్ మాదిగ, గట్టగల్ల బాబు మాదిగ, మచ్చ అఖిల్ మాదిగ, షాగ ప్రవీణ్ మాదిగ, కదారి విజయ్ కుమార్ మాదిగ, నర్సింగ యాదయ్య మాదిగ, నర్సింగ రవి మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 02 (ప్రజామంటలు):** 2018 ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన రెడ్డి కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఏప్రిల్ 8 న సిద్దిపేటలో నిర్వహించే రెడ్ల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయాలని రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయ కులు గోపు జయపాల్ రెడ్డి, చందుపట్ల నరసింహారెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ



వేలాదిమంది రెడ్డి బంధువులతో పొన్నాల బైపాస్ రోడ్డు బ్రిడ్జి దగ్గర బైరి అంజయ్య గార్డెన్స్ లో నిర్వహించే రెడ్ల ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల జేఏసీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి రాజిరెడ్డి, ఎర్రబెల్లి రమణారెడ్డి, రణధీర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అదానీని కొరకే మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణిచివేస్తుంది

**చొప్పదండి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** దాదాపు తొమ్మిదేళ్ల బిజెపి పాలనలో అటు న్యాయవ్యవస్థ, ఇటు పార్లమెంటు వ్యవస్థ ఈ రెండు వ్యవస్థలను వాళ్ళ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ విమర్శించారు. పార్లమెంట్ విధానాలను పక్కన పెట్టి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని సుమనత్వాన్ని స్వేచ్ఛను రాహుల్ గాంధీ గారిని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని అణిచివేసైనా సరే



అదానీని కాపాడాలనే లక్ష్యంతో నరేంద్ర మోడీ బిజెపి సర్వ ప్రయత్నాలు చేస్తుంది. ఇందుకోసం భారతదేశ విశిష్టతను ప్రాముఖ్యతను రాజ్యాంగ వ్యవస్థను, న్యాయవ్యవస్థను తుంగలో తొక్కుతున్నారు. ప్రధాని ఆర్థిక లావాదేవీల పై జేపీసీ వేసి ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని లేదంటే రాహుల్ గాంధీతో పాటు ఈ దేశ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం ఆగదని ఈ దేశానికి దేశ ప్రజలకు జరుగుతున్న అన్యాయం పై పోరాటం కొనసాగుతుందని హెచ్చరించినారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తిరుపతి గౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ ఛైర్మన్ పురం రాజేశం, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరు మహేష్, మునిగాల రాజేందర్, గోల్లే సంపత్, పెద్ది రాజేందర్, ఈర్ల స్వామి, భీమయ్య, జాడి రాజు, సంబోజి సునీల్, నిజానపురం చందు, నల్లాల అఖిల్, దుర్గం చరణ్ తేజ్, బండారి రాజేష్, బత్తిని తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వసతులు కలిపించాలని

### "ప్రజావాణిలో 6వ తరగతి విద్యార్థి పిర్యాదు"

**జగిత్యాల ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణిలో సాధారంగా ప్రజా, వ్యక్తిగత సమస్యలను పరిష్కరించాలిని కోరుతూ ప్రజలు వస్తుంటారు. కానీ జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 6వ తరగతి విద్యార్థి తాను చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో వసతులు కలిపించాలని పిర్యాదు చేయడం అందరిని అచ్చర్యనికి గురి చేసింది. సాధారణంగా ప్రభుత్వ పాటశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని



విద్యార్థి సంఘ నాయకులు ఫిర్యాదు చేయడం చూస్తుంటాం కానీ విద్యార్థి తాను చదువుకున్న పాఠశాలలో వసతులు సక్రమంగా లేవని ఫిర్యాదు చేయడం ఇదే మొదటిసారి ని అధికారులు పేర్కొంటున్నారు. జగిత్యాల పట్టణంకు చెందిన విశ్వంక్ పట్టణంలోని ప్రభుత్వ ఓల్డ్ హైస్కూల్ లో 6 వ తరగతి చదువుతున్నాడు. అయితే తమ పాఠశాలలో బాత్రూములు, త్రాగునీరు, ఫ్యాన్లు సౌకర్యం సక్రమంగా లేదని ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేశాడు. అధికారులు వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వం ఒక వైపు మన ఊరు మనబడి కార్యక్రమం పేరుతో పాఠశాల అభివృద్ధి చేస్తుంటే ఇలా విద్యార్థి వచ్చి మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ కార్యాలయం పలువురిని ఆశ్చర్యాన్ని గురి చేసింది.

## గాగిరెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

● ఆకట్టుకున్న విద్యార్థుల దేశభక్తి నృత్యాలు, వేషధారణలు

● ఎంపీపీ కొత్తవినిత శ్రీనివాస్ రెడ్డి

**చిగురుమామిడి ఏప్రిల్ 03 (ప్రజామంటలు):** గాగిరెడ్డిపల్లె ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు. అందర్నీ ఆకట్టుకున్న విద్యార్థుల దేశభక్తి నృత్యాలు వేషధారణ పండుగ వాతావరణాన్ని తలపించిన వార్షికోత్సవ వేడుకలు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ కొత్తవినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకూరు రవీందర్, ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణ కంటి మంజుల రెడ్డి, చిగురుమామిడి ఎస్ఐ రాజేష్.. హాజరయ్యారు ఈ కార్యక్రమంలో వారు మాట్లా డుతూ.... ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు గీకురూ రవీందర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు గాగిరెడ్డిపల్లె పాఠశాలలో అన్ని రకాల వసతులు కల్పిస్తూ పెద్ద ఎత్తున విద్యార్థులు సంఖ్యను కలిగి ఉండటం సంతోషదగ్గ విషయమని





స్కూల్ ప్రధానోపాధ్యాయునీ పాఠశాల చైర్మన్ ని గ్రామ సర్పంచి నీ అభినందించారు. గ్రామ సర్పంచ్ విద్యావంతుడు కాబట్టి పాఠశాలను గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతున్నడు. ఈ వార్షికోత్సవ వేడుకలకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారం అందిం చిన వారితో పాటు అతిథులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బెత్ రాజిరెడ్డి, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి, ఎస్సై సాముల రాజేష్, సర్పంచ్ సన్నీల్లా వెంకటేష్, ఉప సర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ మంద శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ సాంబారి కొమురయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోళ చందు, కో ఆప్షన్ నెంబర్ కాల్వల రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథ్ రెడ్డి, శంభు రెడ్డి నాయకులు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com